సాక్షి
పశ్చిమగోదావరి
శుక్రవారం । 10 । ఫిబ్రవరి । 2023



అర కిలో వెండి వితరణ

తాడేపల్లిగూడెం రూరల్: శ్రీముత్యాలమ్మ వెండి చీర నిమిత్తం విశాఖపట్నంకు చెందిన మాకా నాగేశ్వరరావు, మాకా సంపత్‌కుమార్‌లు 501 గ్రాముల వెండిని అందజేశారు.



ఉద్యానంలో బుక్ బ్యాంక్

తాడేపల్లిగూడెం: ఉద్యాన వర్సిటీలో ఉద్యోగ విరమణ చేసిన అధికారులు అందచేసిన పుస్తకాలతో గురువారం వర్సిటీలో బుక్ బ్యాంక్ ఏర్పాటుచేశారు.

వైభవంగా ధ్వజ జీవ ప్రతిష్ట



పెనుగొండ: లక్ష్మీ జనార్ధన స్వామి ఆలయ శిఖర, జీవ ధ్వజ ప్రతిష్ట గురువారం వైభవంగా నిర్వహించారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు.

ఉప్పునీటికి అడ్డుకట్ట

- కొల్లేరు ప్రాంతంలో రెగ్యులేటర్ల నిర్మాణం
- రూ.470 కోట్లతో సవరించిన అంచనాలు
- త్వరలో టెండర్లు పిలవనున్న అధికారులు



ఆకివీడులోని ఎన్‌హెచ్, రైల్వే బ్రిడ్జి సమీపంలో నిర్మించ తలపెట్టిన రెగ్యులేటర్ ప్రదేశం

ఆకివీడు: సముద్రం నుంచి ఉప్పు నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన మూడు రెగ్యులేటర్ల నిర్మాణానికి కసరత్తులు జరుగుతున్నాయి. ఇటీవల నరసాపురంలో జరిగిన కార్యక్రమంలో రెగ్యులేటర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే. కృష్ణా కొల్లేరు సెలినిటీ వాటర్ మిటిగేషన్ ప్రాజెక్టుతో కొల్లేరు రెగ్యులేటర్ల నిర్మాణానికి తొలుత రూ. 410.14 కోట్ల వ్యయంతో టెండర్లు పిలిచారు. ఆకివీడు వద్ద రెగ్యులేటర్ నిర్మాణానికి రూ.86 కోట్లు, పడతడికి వద్ద రూ.136.06 కోట్లు, మొల్లపర్రు వద్ద రూ. 188.08 కోట్లతో పాత ఎస్టిమేట్లు ఉన్నాయి. ఇటీవల మెటీరియల్ ధరలు పెరిగిపోవడంతో టెండర్లు వేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. దీంతో ఎస్టిమేట్లను పునరుద్ధరించాలని ప్రభుత్వం సూచించింది. ఆ ప్రకారంగా రీ ఎస్టిమేట్లు వేసి ప్రభుత్వ ఆమోదం కోసం డ్రైనేజీ శాఖ నివేదికలు పంపింది. ప్రాజెక్టు క్రింద మూడు రెగ్యులేటర్ల నిర్మాణానికి రూ.470.12 కోట్లు అంచనాలు వేశారు. ప్రభుత్వ ఆమోద ముద్ర వేసిన తరువాత మళ్లీ టెండర్లు పిలవనున్నారు.

రెగ్యులేటర్లతో ఉప్పునీటికి సంకెళ్లు

ఉప్పునీటి ప్రవాహంతో వేలాది ఎకరాల పంట భూములు చౌడు బారుతున్నాయని, సాగుకు పనికిరాకుండా పోతున్నాయని రైతులు వాపోతున్నారు. మరోపక్క కొల్లేరు సరస్సులోకి ఉప్పునీరు ప్రవేశిస్తుందని, ఇది పర్యావరణానికి, జీవ సమతుల్యానికి హానికరమని పలువురు పేర్కొంటున్నారు. ఉప్పునీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేయకపోతే ప్రతీ ఏటా వేలాది కోట్ల నష్టం వాటిల్లుతుందని, లక్షల కోట్ల విలువైన భూములు నిసత్తువగా మారిపోతాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రెగ్యులేటర్ల ఆవశ్యకతను గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జలవనరుల నిపుణులు, ఉన్నతాధికారులతో చర్చించిన తరువాత రెగ్యులేటర్ల నిర్మాణంపై ఒక నిర్ణయానికి వచ్చారు.

5వ కాంటూరు వరకూ నీటి నిల్వ

కొల్లేరు సరస్సులోని ఐదో కాంటూర్ వరకూ నీటిని నిల్వ చేసి సరస్సుకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు రెగ్యులేటర్ నిర్మాణం దోహదపడుతుందని పలువురు చెబుతున్నారు. కాంటూర్ ఐదు లోపల ఉన్న ప్రభుత్వ భూమి సుమారు 70 వేల ఎకరాల్లో నీటి నిల్వ సమృద్ధిగా ఉంటుంది. సరస్సు పరీవాహక ప్రాంతంలో జీవ వైవిధ్యం, జీవ సమతుల్యం కాపాడే అవకాశం ఉంది. సరస్సులో లక్షలాది జీవరాసులతో పాటు కొల్లేటి కొంగలు, విదేశీ, స్వదేశీ పక్షి సంతతి వృద్ధిచెంది, పక్షి జాతి అంతరించి పోకుండా మార్గం సుగమమవుతోంది.

త్వరలో రీ టెండర్లు

కొల్లేరు ప్రాంతంలో రెగ్యులేటర్ల నిర్మాణంపై రీ ఎస్టిమేట్ వేసి ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే ప్రభుత్వం నుంచి ఆమోదం వస్తుంది. వెంటనే రీ టెండర్లు పిలుస్తాం. గతంలో వేసిన ఎస్టిమేట్లలో ధరల వ్యత్యాసం ఉంది. పెరిగిన ధరలకు అనుగుణంగా ఎస్టిమేట్లు వేశాం.

– పీ.సుబ్రహ్మణ్యేశ్వరరావు, డీఈ, డ్రైనేజీ శాఖ, భీమవరం

కొల్లేరు పరిరక్షణే ధ్యేయం



కొల్లేరు సరస్సు పరిరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుంది. కొల్లేరు రక్షణలో భాగంగా ఉప్పునీరు కొల్లేరు ప్రాంతంలోకి ప్రవేశించకుండా రెగ్యులేటర్ల నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రావడం శుభ సూచకం.

– ముంగర నర్సింహారావు, కొల్లేరు ప్రాంత నాయకుడు

వంతెనల మధ్య రెగ్యులేటర్



కొల్లేరు సరస్సును ఐదో కాంటూరు వరకూ పరిరక్షించేందుకు ఆకివీడు ఉప్పుటేరు వంతెన వద్ద రెగ్యులటేర్ నిర్మించనున్నారు. రీ ఎస్టిమేట్‌తో రెగ్యులేటర్ నిర్మాణ వ్యయం రూ.105 కోట్లకు చేరుకుంది. త్వరలోనే టెండర్లు పిలవనున్నారు. రెగ్యులేటర్‌తో సరస్సులో నీటిమట్టం స్థిరంగా ఉంటుంది.

– టీ.అప్పారావు, డ్రైనేజీ డీఈ, ఉప్పుటేరు డివిజన్

పట్టిసంలో ఏర్పాట్ల పరిశీలన



ప్లాట్‌ఫాంలు పరిశీలిస్తున్న ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ

పోలవరం రూరల్: పట్టిసం శైవ క్షేత్రంలో ఈ నెల 18న జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ ఆదేశించారు. పోలవరం మండలం పట్టిసం శివక్షేత్రం రేవులో ఉత్సవ ఏర్పాట్లను ఆయన గురువారం సాయంత్రం పరిశీలించారు. రేవులో పంట్లు ఎక్కే ప్రదేశంలో ఏర్పాటు చేస్తున్న ర్యాంపును పరిశీలించారు. గోదావరి నదిలో ఎంత పొడవున పంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఎంత లోతు ఉందనే విషయాలను తెలుసుకున్నారు. గోదావరి ఉత్సవాల సమయానికి తగ్గితే వెడల్పు తగ్గించేలా ప్రయత్నించాలని పేర్కొన్నారు. నది దాటే సమయంలో భక్తులకు చేసే ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహించవద్దని, తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వాహనాలపై వచ్చే వాహనదారులకు వాహనాలు నిలుపుకునేందుకు ప్రత్యేక పార్కింగ్ ప్లేస్‌లు ఏర్పాటు చేయాలని ఆ పార్కింగ్ ప్రాంతంలో సీసీ కెమేరాలు కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల రద్దీ పరిస్థితిని ఎప్పటికప్పుడు కంట్రోల్ రూం నుంచి సమాచారం సేకరించాలన్నారు. ఎక్కడెక్కడ కంట్రోల్ రూంలు ఏర్పాటుచేస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్నారు. శివక్షేత్రం వద్ద దైవదర్శనం చేసుకునే క్యూలైన్‌లలో చిన్నారులు, వృద్ధులు ఏ విధమైన ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. మజ్జిగ, తాగునీరు సరఫరా ఏ విధంగా జరుగుతుందనే విషయం కూడా తెలుసుకున్నారు. క్యూలైన్‌లు, బారికేడ్లు పరిశీలించారు. కాలినడకన వచ్చే భక్తులు స్వామి వారి దర్శనం చేసుకుని తిరిగి ప్రశాంతంగా వెళ్లేలా పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు.

న్యూస్‌రీల్

86,557 దరఖాస్తుల పరిశీలన



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ప్రశాంతి, జేసీ మురళి

భీమవరం (ప్రకాశంచౌక్): జిల్లాలో ఓటరు నమోదు, చిరునామా మార్పునకు సంబంధించి గత ఏడాది ఆగస్టు 1 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 8 వరకు వచ్చిన 86,557 దరఖాస్తులలో 76,359 పరిశీలించి అనంతరం ఆమోదించామని కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లతో ఓటరు నమోదు, దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఫారం 6కి చెందిన 31,530 దరఖాస్తులకు 27,021 ఆమోదించగా 2,829 తిరస్కరించామని 1,779 పరిశీలన దశలో ఉన్నట్లు వివరించారు. ఫారం 7 కోసం 47,998 దరకాస్తులకు 43,821 ఆమోదించామని, 3,668 రిజెక్ట్ చేశామని తెలిపారు. ఫారం 8కి చెందిన 7,029 దరఖాస్తులకు 5,517 ఆమోదించగా 1,037 తిరస్కరించామని, 539 పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో ఫిబ్రవరి 8 నాటికి 14,38,098 ఓటర్లు ఉండగా వాటి వివరాలు ఆధార్‌కు అనుసంధానం పూర్తి చేశామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ జేవీ మురళీ, డీఆర్‌ఓ కె.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

దళారుల మాటలు నమ్మొద్దు

ఎస్పీ యు.రవిప్రకాష్

సాక్షి, భీమవరం: పోలీసు ఉద్యోగాలిప్పిస్తామని దళారులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని ఎస్పీ యు.రవిప్రకాష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుళ్లు, సబ్ ఇన్‌స్పెక్టర్ల పోస్టులకు నోటిఫికేషన్ వెలువడడంతో కొంతమంది దళారులు అభ్యర్థులకు మాయమాటలు చెప్పి ఉద్యోగాలిప్పిస్తామని ప్రచారం చేసుకుంటారని, రిక్రూట్‌మెంట్ బోర్డు పరీక్షలు పారదర్శకంగా నిర్వహిస్తుందని అందువల్ల దళారుల మాటలు నమ్మవద్దని రవి ప్రకాష్ స్పష్టం చేశారు. ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వారి సమాచారాన్ని పోలీసులకు తెలియచేయాలని.. చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నిట్‌తో వాసవీ ఒప్పందం



నిట్‌తో ఒప్పందం కుదుర్చుకుంటున్న వాసవీ కళాశాల, ఇతర కళాశాలల ప్రతినిధులు

తాడేపల్లిగూడెం: నిట్ ఏపీతో పరిజ్ఞాన బదలాయింపునకు సంబంధించి గురువారం వాసవీ ఇంజనీరింగ్ కళాశాల, ఇతర కళాశాలలు మ్యూచువల్ ఆఫ్ అండర్‌స్టాండింగ్(ఎంఓయు) కుదుర్చుకున్నాయి. నిట్ ఏపీ ఎస్ఆర్‌కె సెమినార్ హాలులో ఈ ఒప్పందం జరిగింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించేందుకు వీలుగా అకడమిక్ అంశాలు, పరిశోధన, పబ్లికేషన్స్, పేటెంట్ల అంశాలు ఈ ఒప్పందంలో ఉన్నాయి. అంతర్జాతీయ, జాతీయ, లోకల్ కమ్యూనిటీ ప్రాజెక్టు నిధులను సాధించడంలో పరస్పర సహకారం అందించుకునేందుకు ఈ ఒప్పందాలు జరిగాయి. టీచింగ్, లెర్నింగ్, జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడంలో, కరిక్యులం డెవలప్‌మెంటు, స్టూడెంట్ స్పాన్సర్ ప్రోగ్రాంలో సహకారం, ఫ్యాకల్టీ, స్టూడెంట్ స్టార్టప్‌లను సాధించడంలో సహకారం, కన్సల్టెన్సీ సర్వీస్, ఆధునిక ప్రయోగశాలలను వినియోగించుకోవడం ఈ ఒప్పందంలో ఉన్నాయి. నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ ప్రమోద్ పడోలే పరోక్ష పర్యవేక్షణలో ఈ ఒప్పందం జరిగింది. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ దినేష్ శంకరరెడ్డి మాట్లాడుతూ ఏపీ నిట్‌లో పనుల కోసం రెండో దశలో రూ. 150 కోట్లతో ప్రయోగశాలలు, రూ.600 కోట్లతో ఇతర సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు పంపామన్నారు. కంపెనీలు, పరిశ్రమలు, విద్యా సంస్థలతో కలిసి ఇంతవరకు చేసుకున్న ఒప్పందాలు 24కు చేరాయన్నారు. వాసవీ కళాశాలతో పాటు ఎస్ఆర్‌కేఆర్, శశి ఇంజనీరింగ్ కళాశాలలతో ఒప్పందాలు చేసుకున్నామన్నారు. నిట్ రీసెర్చ్ కన్సల్టెన్సీ జీవీ శాస్త్రి, వాసవీ సెక్రటరీ, కరస్పాండెంటు చలంచర్ల సుబ్బారావు, నిట్ అసోసియేట్ డీన్ సందీప్ పాల్గొన్నారు.

నేడు జలవనరుల శాఖ మంత్రి పరిశీలన

పోలవరం రూరల్: పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు శుక్రవారం పరిశీలించనున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. గురువారం రాత్రికి పోలవరం ప్రాజెక్టు ప్రాంతంలో బస చేసి శుక్రవారం ఉదయం క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించనున్నారు. అనంతరం పనుల ప్రగతిపై అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం రాజమండ్రి బయలుదేరి వెళతారు.

ఆర్డీఓ, డీఎస్పీ కార్యాలయాలకు తాత్కాలిక భవనాలు

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



వివరాలు వెల్లడిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: తాడేపల్లిగూడెం పట్టణంలో ఆర్డీఓ, డీఎస్పీ కార్యాలయాల ఏర్పాటుకు తాత్కాలిక భవనాలను సిద్ధం చేసినట్లు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. గురువారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో ఆర్డీఓ, డీఎస్పీ కార్యాలయాల ఏర్పాటుకు ఆదేశాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇది చరిత్రాత్మక నిర్ణయమన్నారు. గతంలో పశ్చిమ గోదావరి జిల్లాగా ఉన్న సమయంలో తాడేపల్లిగూడెం జిల్లాకు కేంద్ర స్థానంలో ఉందన్నారు. నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు తాడేపల్లిగూడెం కేంద్ర స్థానంగా ఉండటంతో రెవెన్యూ, పోలీస్ డివిజన్ల కోసం తాడేపల్లిగూడెంను ఎంపిక చేయడం సరైన నిర్ణయమన్నారు. పాలకొల్లు, నర్సాపురం, ఉండి తదితర నియోజకవర్గాలతోపాటు నర్సాపురం పార్లమెంటరీ నియోజకవర్గం కావడంతో భీమవరంలో జిల్లా కలెక్టరేట్ ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారన్నారు. తాడేపల్లిగూడెం పట్టణం నుంచి ఇటు రాజమండ్రి, అటువైపు గన్నవరం ప్రాంతాలకు గంటన్నర సమయంలో చేరుకునే సౌలభ్యం ఉందన్నారు. అన్ని సరకులకు హోల్‌సేల్ మార్కెట్‌గా పేరున్న గూడెంను మొదటసారి ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామన్నారు. వీటిన్నింటిని పరిగణలోకి తీసుకుని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సహకరించారన్నారు. పట్టణానికి గతంలోనే ప్రధాన కార్యాలయాలు ఏర్పాటు చేయాల్సి ఉందని.. ఇప్పుడు ఒకే అవ్వడం గర్వకారణంగా భావిస్తున్నామన్నారు.

కాపు సామాజిక వర్గానికి సముచిత స్థానం

ముఖ్యమంత్రి జగన్ కాపు సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించడం అందరూ పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఆర్థిక వెనుకబాటు కలిగిన వర్గాలకు మేలు కలిగించేలా విజ్ఞతతో చేశారన్నారు. తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుని పథకాలను అందిస్తున్నారని తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌కు సంబంధించి కొన్ని దినపత్రికలు, చానళ్లు తప్పుడు ప్రచారం చేయడం హేమమైన చర్య అన్నారు. రాష్ట్ర పరిధిలో లేని అంశాలు రాష్ట్ర ప్రభుత్వానికి అంటగట్టడం వారి దుర్మార్గపు ఆలోచనకు నిదర్శనమన్నారు.

పవన్ తీరు అర్థం కావడం లేదు


పవన్ కల్యాణ్ కాపులకు అందిస్తున్న రిజర్వేషన్‌పై మాట్లాడే తీరు అర్థం కావడంలేదన్నారు. ఈడబ్ల్యూసీ రిజర్వేషన్ విషయంలో పవన్ మాట్లాడేతీరు ప్రజలన తప్పుదోవ పట్టించేలా ఉందన్నారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా కాపులకు జగన్ న్యాయం చేస్తున్నారని అదేరీతిలో కాపు సామాజిక వర్గ మహిళలకు కాపు నేస్తం తదితర పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మహానేత వైఎస్ రాజశేఖరెడ్డి ఇదే తరహాలో కాపులకు న్యాయం చేసేందుకు కృషి చేశారన్నారు. ఉపముఖ్యమంత్రి పదవిని కాపు సామాజిక వర్గానికి అందచేశారన్నారు.

లోకేష్ పాదయాత్రకు ఆదరణ కరువు

లోకేష్ యువగళం కార్యక్రమానికి ప్రజాదరణ లేకపోవడంతో లక్షలు ఖర్చుచేసి జనసమీకరణ చేస్తున్నారని.. అయిన ఆశించిన ఆదరణ లేకపోవడంతో ఆయన బాధ వర్ణనాతీతంగాఉంది. సొంత జిల్లాలో యువగళంతో హాస్యాన్ని పండిస్తున్నారని వాఖ్యానించారు. గడప గడపకు కార్యక్రమంలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన ప్రతీ ఒక్కరూ జగన్‌కే మద్దతు పలుకుతున్నారని తెలిపారు. భవిష్యత్తు ఎన్నికల్లో మళ్ళీ జగన్మోహనరెడికే ముఖ్యమంత్రిగా పట్టం కట్టేందుకు సమయత్తమయ్యారన్నారు.

మోగిన ఎన్నికల నగారా

- ఉమ్మడి జిల్లాలో మార్చి 21 వరకు ఎన్నికల కోడ్
- మార్చిలో ఖాళీ కానున్న 2 స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాలు
- 16న నోటిఫికేషన్ జారీ, 23న నామినేషన్ల స్వీకరణ
- వచ్చే నెల 16న ఎన్నికలు, ఓట్ల లెక్కింపు



సాక్షి ప్రతినిధి, ఏలూరు: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఎన్నికల నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఉమ్మడి జిల్లాలో గురువారం నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. జిల్లాలో ఖాళీ కానున్న రెండు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక వచ్చే నెల నిర్వహించనున్నారు. ఈ క్రమంలో వచ్చే 16 వరకు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి రానుంది. ఉమ్మడి పశ్చిమగోదావరి నుంచి టీడీపీకి చెందిన అంగర రామ్మోహనరావు, మంతెన సత్యనారాయణరాజు స్థానిక సంస్థల కోటాలో 2017లో ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు. వీరి పదవీ కాలం ఈ ఏడాది మే 1తో ముగియనుంది. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా టీచర్లు, గ్రాడ్యుయేట్లతో పాటు 8 స్థానిక సంస్థల ఎమ్మెల్సీల ఖాళీలకు సంబంధించి ఎన్నికల ప్రక్రియ జరగనుంది. ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేశారు.

16న నోటిఫికేషన్ జారీ

ఈ నెల 16 ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. 23న నామినేషన్ల స్వీకరణ, 24న నామినేషన్ల పరిశీలన, 27న ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించనున్నారు. మార్చి 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించి మార్చి 16న కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసి గెలుపొందిన వారికి డిక్లరేషన్ అందచేసి మార్చి 21కి ఎన్నికల ప్రక్రియను ముగించేలా నోటిఫికేషన్ సిద్ధం చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన క్రమంలో జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదు. ఎన్నికల కోడ్ జిల్లాలో పక్కాగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు అందాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించి జాయింట్ కలెక్టర్ పీ.అరుణ్‌బాబును ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నియమించారు.

ఓటర్లు వీరే

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, నగర పాలక సంస్థ కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లకు ఓటు హక్కు ఉంటుంది. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 85 శాతానికి పైగా స్థానాలు వైఎస్సార్‌సీపీ దక్కించుకుంది. ఈ క్రమంలో రెండు ఎమ్మెల్సీ స్థానాలు అధికార పార్టీ సునాయాసంగా కైవసం చేసుకోనుంది. ఉమ్మడి జిల్లాలో 48 మంది జెడ్పీటీసీలకు 46 మంది వైఎస్సార్‌సీపీ, ఒకరు టీడీపీ, ఒకరు జనసేన నుంచి గెలుపొందారు. 48 మంది ఎంపీపీల్లోనూ 46 వైఎస్సార్‌సీపీ, ఒకరు టీడీపీ, ఒకరు జనసేన కాగా.. 863 ఎంపీటీసీలకు 673 వైఎస్సార్‌సీపీ 102 టీడీపీ, 61 జనసేన, 3 బీజేపీ, 1 కాంగ్రెస్, 14 మంది స్వతంత్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఏలూరు నగరంలో 50 మంది కార్పొరేటర్లు, జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీ, కొవ్వూరు, నిడదవోలు, నర్సాపురం, ఆకివీడు కౌన్సిలర్లు కూడా ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

రైతుబజార్ల అభివృద్ధికి కృషి



ఏలూరు పత్తేబాద రైతుబజారును తనిఖీ చేస్తున్న మార్కెటింగ్ కమిషనర్ రాహుల్‌పాండే

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రాష్ట్రంలో రైతు బజార్ల అభివృద్ధికి కృషి చేస్తున్నామని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్ పాండే తెలిపారు. గురువారం స్థానిక పత్తేబాద రైతు బజారును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బజార్ల ద్వారా ప్రజలకు అత్యంత తక్కువ ధరలకే కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అలాగే రైతులకు సైతం దళారుల బారిన పడకుండా వారి ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడానికి రైతు బజారులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఏలూరు రైతు బజారులో షెడ్లులు పాతబడిపోయాయని, వాటిని అంచెలంచెలుగా అభివృద్ధి చేసుకోవడానికి తగిన నిధులు విడుదల చేస్తామని, ఈ మేరకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. మరుగుదొడ్లను నూతనంగా నిర్మించడానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. మార్కెట్ యార్డులో నిమ్మకాయల లావాదేవీలపై ఆరాతీసి గ్రేడింగ్ మిషన్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. రైతులు, వ్యాపారస్తులు, హమాలీలతో సమావేశం నిర్వహించారు.

శ్రీవారి ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం



ప్రమాణ స్వీకారం అనంతరం శ్రీవారి ఆలయ నూతన ధర్మకర్తల మండలి చైర్మన్, సభ్యులతో ఎమ్మెల్యేలు తలారి వెంకట్రావు, అబ్బయ్య చౌదరి

ద్వారకాతిరుమల: రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. కొండపైన మాధవ కల్యాణ మండప సముదాయంలోని వైజయంతి కల్యాణ మండపంలో ఉదయం 11.15 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం మధ్యాహ్నం వరకూ కొనసాగింది. ముందుగా ప్రమాణ స్వీకార వేదిక వద్దకు వచ్చిన ట్రస్టు బోర్డు సభ్యులకు ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఇందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గోపాలపురం, దెందులూరు ఎమ్మెల్యేలు తలారి వెంకట్రావు, కొఠారు అబ్బయ్య చౌదరిలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ధర్మకర్తల మండలి సభ్యులందరితో ఒకేసారి ఆలయ ఈఓ త్రినాథరావు ప్రమాణస్వీకారం చేయించారు. ట్రస్టు బోర్డు చైర్మన్‌గా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్వీ.సుధాకరరావు, సభ్యులుగా నాళ్లం కృష్ణవీర సుబ్బలక్ష్మి (రాజానగరం మండలం పాలచర్ల), చిట్టూరి మణి (కొవ్వూరు), ముస్సే శ్రీను (పెదవేగి మండలం వేగివాడ), పెద్దిరెడ్డి వెంకటకొండ పద్మ (ద్వారకాతిరుమల), మానుకొండ సుబ్బారావు (ద్వారకాతిరుమల మండలం సత్తెన్నగూడెం), తానంకి గంగరాజు (గోపాలపురం మండలం పెద్దాపురం), పాయం మంగతాయారు (గోపాలపురం మండలం బుచ్చింపేట), నూకాల అమ్మాజీ (ఏలూరు), పాల వెంకటేశ్వరరావు (అగ్రహారం మండలం కొత్తపల్లి), బోడపాటి దేవిమౌనిక (తణుకు మండలం మండపాక), ఆచంట అనసూయ (దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం), గుర్రం సూర్యావతి (రాజమండ్రి), వాసా రామకృష్ణ (జంగారెడ్డిగూడెం), ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ఆలయ ప్రధానార్చకులు పీవీ ఎస్ఎస్ఆర్ జగన్నాథాచార్యులు (రాంబాబు) చినవెంకన్న సాక్షిగా ప్రమాణం చేశారు.

సేవే లక్ష్యంగా ముందుకు సాగాలి : నూతన ట్రస్టు బోర్డు సభ్యులు సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. గతంలో ధనికులు, ఉన్నత వర్గాల వారికే పాలక మండళ్లలో స్థానం దక్కేదని, తమ ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని, అందులో భాగంగానే ప్రస్తుత శ్రీవారి దేవస్థానం ట్రస్టుబోర్డులో 7 గురు మహిళలకు సభ్యులుగా చోటు దక్కిందన్నారు. చిత్తశుద్ధి, నిజాయితీ, దైవభక్తి, సేవాతత్పరత కలిగిన వారినే ట్రస్టు బోర్డుల్లో నియమించినట్టు చెప్పారు. ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ గతంతో పోలిస్తే శ్రీవారి క్షేత్రం బాగా అభివృద్ధి చెందిందన్నారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు నూతన పాలకవర్గం కృషి చేయాలన్నారు. ఆ తరువాత చైర్మన్ సుధాకరరావు మాట్లాడుతూ భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్వీ నివృతరావు, వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

• ధనలక్ష్మీ నమోస్తుతే



భీమవరం పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మ వారి ఆలయ 59వ వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు ధనలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు

- భీమవరం (ప్రకాశం చౌక్)

నేడు ఎస్‌పీఎల్ ఫైనల్స్




మొదటి సెమీఫైనల్లో విజేతగా నిలిచిన భీమవరం విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు, రెండో సెమీ ఫైనల్లో విజేత ఏలూరు సర్ సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జట్టు

సాక్షి, భీమవరం: ‘సాక్షి’ మీడియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాక్షి ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) క్రికెట్ పోటీలు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. గురువారం జరిగిన సెమీఫైనల్స్ పోటీల్లో జట్లు హోరాహోరీగా పోరాడాయి. మొదటి సెమీఫైనల్ మ్యాచ్‌లో ఏలూరు సర్ సీఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల, భీమవరం విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్లు తలపడ్డాయి. ఎస్‌వీకేపీ అండ్ పీవీ జూనియర్ కాలేజి జట్లు విజయం కోసం నువ్వా నేనా అన్నట్లు మ్యాచ్ సాగింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన సీఆర్‌రెడ్డి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 87 పరుగులు చేసింది. అనంతరం విష్ణు కళాశాల జట్టు 9.3 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 88 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి, 3 వికెట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసి ఫైనల్స్‌లోకి దూసుకువెళ్లింది.

రెండో సెమీఫైనల్ మ్యాచ్ ఏలూరు సర్ సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, సీతారాంపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న స్వర్ణాంధ్ర కళాశాల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. అనంతరం సీఆర్ రెడ్డి జట్టు 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి విజయాన్ని అందుకుంది.

జూనియర్, సీనియర్స్ విభాగాల్లో..

గత 6 రోజులుగా నిర్వహిస్తున్న సాక్షి ప్రీమియర్ లీగ్ పోటీలు ఫైనల్స్‌కు చేరుకున్నాయి. సీనియర్, జూనియర్ విభాగంలో రెండు ఫైనల్స్ నిర్వహించనున్నారు. సీనియర్ విభాగంలో ఏలూరు సర్ సీఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, భీమవరం విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్లు తలపడనున్నాయి. జూనియర్ విభాగంలో ఏలూరు సర్ సీఆర్ రెడ్డి పాలిటెక్నిక్, సర్ సీఆర్ రెడ్డి జూనియర్ కళాశాల జట్లు కప్పు కోసం పోటీపడనున్నాయి.

క్లుప్తంగా

రీ సర్వే ద్వారా ఆలయ భూముల పరిరక్షణ



మాట్లాడుతున్న దేవదాయశాఖ జేసీ చంద్రశేఖర్ ఆజాద్

ద్వారకాతిరుమల: అన్యాక్రాంతమైన దేవదాయ భూములను రీ సర్వే ద్వారా గుర్తించవచ్చని దేవదాయశాఖ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. శ్రీవారి దేవస్థానం నిత్యాన్నదాన భవనంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంపై గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. కాకినాడ జోన్ పరిధిలోని తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, కోనసీమ, కాకినాడ, ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని ఆలయాల ఈఓలు సుమారు 300 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చంద్రశేఖర్ ఆజాద్ మాట్లాడుతూ ఆయాల భూములు రీ సర్వే జరిగే సమయంలో సంబంధిత కార్యనిర్వాహణాధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. భూములకు సంబంధించిన రికార్డులను ముందుగానే సరిచూసుకోవాలని చెప్పారు. అన్యాక్రాంతమైన భూములను గుర్తించేందుకు ఈ రీసర్వే ఉపయోగపడుతుందని, దేవుడి భూములను తిరిగి దేవుడి చెంతకు చేర్చేందుకు ఇది మంచి అవకాశమన్నారు. సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను చినవెంకన్న దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాథరావు పర్యవేక్షించారు. అతిథులుగా అడిషినల్ కమిషనర్ టి.చంద్రకుమార్, జాయింట్ రీజనల్ కమిషనర్ ఎం.సురేష్‌బాబు, డిప్యూటీ కమిషనర్ విజయరాజు, అసిస్టెంట్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థుల దుర్మరణం

- బుల్లెట్‌పై వేగంగా వెళుతూ లారీని ఢీకొన్న యువకులు
- యువకుల శరీరాలపై నుంచి వెళ్లిన లారీ.. ఛిద్రమైన దేహాలు
- జంగారెడ్డిగూడెం హైవేలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఘటన
- మితిమీరిన వేగంతో వాహనం నడపడంతోనే ప్రమాదం



లారీ టైర్ కింద సాయికుమార్ మృతదేహం



ఘటనాస్థలంలో జానకిరామ్ మృతదేహం



మోకా జానకిరామ్ (ఫైల్)



కొట్టేటి సాయికుమార్ (ఫైల్)

జంగారెడ్డిగూడెం: పట్టణ పరిధిలోని జాతీయ రహదారి (516డి)పై విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు ఘటనా స్థలంలో దుర్మరణం పాలయ్యారు. ఎస్సై ఎం.సాగర్‌బాబు, సహచర విద్యార్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన మోకా జానకిరామ్ (21) జంగారెడ్డిగూడెం మండలం వేగవరంలోని నోవా ఇంజినీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. అలాగే తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం మల్లవరం గ్రామానికి చెందిన కొట్టేటి సాయికుమార్ (22) ఇదే కళాశాలలో ఇంజినీరింగ్ నాలుగో ఏడాది పూర్తయి బ్యాక్‌లాగ్‌లు ఉండటంతో సప్లిమెంటరీ పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్నాడు. వీరిద్దరూ వేగవరంలో ఓ రూమ్‌ను అద్దెకు తీసుకుని ఉంటున్నారు. గురువారం సాయంత్రం వ్యక్తిగత పనులపై ఇద్దరూ బుల్లెట్‌పై జంగారెడ్డిగూడెం వెళుతున్నారు. సబ్‌స్టేషన్ సమీపంలోకి వచ్చేసరికి జంగారెడ్డిగూడెం నుంచి హైదరాబాద్ వెళుతున్న లారీని బుల్లెట్ ఢీకొంది. ఈ ప్రమాదంలో జానకిరామ్ తలపైభాగం నుంచి లారీ దూసుకుపోగా, సాయికుమార్ లారీ వెనుక చక్రాల మధ్య ఇరుక్కుపోయి ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్సై ఎం.సాగర్‌బాబు, సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని పరిశీలించారు. సహచర విద్యార్థుల సహాయంతో ఇద్దరి మృతదేహాలను మానవతకు చెందిన వాహనంలో స్థానిక ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. జానకిరామ్, సాయికుమార్ ప్రయాణిస్తున్న బుల్లెట్‌కు ఒక సీటే ఉండటం గమనార్హం. సహచర విద్యార్థులు తెలిపిన వివరాలు ప్రకారం వేగవరంలో వీరు బయలుదేరే సమయంలో బుల్లెట్‌ను జానకిరామ్ నడుపుతున్నట్లు చెబుతున్నారు. మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణం అని చెబుతున్నారు. కాగా వీరి మృతిపై సహచర విద్యార్థులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. బయలుదేరిన కొద్దిసేపటికే స్నేహితులు తమ కళ్ల ముందే విగత జీవులుగా మారడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎస్సై సాగర్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లోక్ అదాలత్ విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి జి.రాజేశ్వరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.శశిధర్ రెడ్డి

ఏలూరు (టూటౌన్): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా ఈనెల 11న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి.రాజేశ్వరి కోరారు. స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె ఏలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.శశిధర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా రాజీకి యోగ్యమైన 6,962 కేసులను గుర్తించామన్నారు. వీటితో మిగిలిన కేసుల్లో కూడా రాజీయోగ్యమైన కేసులను పరిష్కరించడం జరుగుతుందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేసేందుకు న్యాయవాదులు, కక్షిదారులు సహకరించాల్సిందిగా కోరారు.

హ్యాండ్‌బాల్ వర్సిటీ మహిళా జట్టు ఎంపిక



జేఎన్‌టీయూ మహిళా జట్టు సభ్యులు

దెందులూరు: వేగవరంలోని హేలాపురి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జేఎన్‌టీయూ (కాకినాడ) మహిళా హ్యాండ్‌బాల్ జట్టును ఎంపిక చేశామని ప్రిన్సిపాల్ ఎం.రాధాకృష్ణ, ఏఓ టీఎస్ కరుణానిధి అన్నారు. గురువారం వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నత్తానియేల్ మాట్లాడుతూ టెక్నికల్ ఎడ్యుకేషన్ నుంచి క్రీడలను ప్రోత్సహిస్తున్న జేఎన్‌టీయూ (కాకినాడ) నిర్వాహకులను అభినందించారు. జట్టు సభ్యులు ఈనెల 15న కొట్టాయంలో జరిగే సౌత్ జోన్ హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ప్రభుత్వ వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నత్తనియేల్, డీఎస్‌డీఓ శ్రీనివాసరావు, అబ్జర్వర్, సీఆర్ఆర్ కళాశాల పీడీ సంజీవ్ పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో మంత్రి పినిపే



ఆలయంలో మంత్రి పినిపే విశ్వరూప్

ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ గురువారం రాత్రి సందర్శించారు. క్షేత్రంలో వివాహ వేడుకకు హాజరైన ఆయన ఆలయానికి విచ్చేశారు. దేవస్థానం అధికారులు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రదక్షిణల అనంతరం మంత్రి విశ్వరూప్ స్వామి, అమ్మవార్లను దర్శించి, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో అర్చకులు, పండితులు ఆయనకు శ్రీవారి శేషవస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలికారు. స్వామివారి మెమెంటో, ప్రసాదాలను అందజేశారు.

జాతీయ రహదారి నిర్మాణానికి సన్నాహాలు

బుట్టాయగూడెం: జీలుగుమిల్లి నుంచి బుట్టాయగూడెం మీదుగా తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు వరకూ జాతీయ రహదారి నిర్మాణానికి జాతీయ రహదారుల శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. సుమారు 86.7 కి.మీ మేర (365బీ) జాతీయ రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. ఈ రహదారి జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, కన్నాపురం, పోలవరం, పట్టిసీమ మీదుగా తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి, కొవ్వూరు వరకూ ఉంటుంది. ఈ మేరకు గతంలోనే భూసేకరణ చేశామని, సుమారు రూ.600 కోట్లతో రహదారి పనులు చేపట్టనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు(మెట్రో): జిల్లా పౌరసరఫరాల మేనేజర్ కార్యాలయంలో అకౌంటెంట్ (గ్రేడ్–3) రెండు ఖాళీలకు గాను ఈనెల 10వ తేదీ శుక్రవారం నోటిఫికేషన్ వెలువడనున్నట్లు జేసీ పి.అరుణ్‌బాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హత ఉండి, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఏలూరు డాట్ ఏపీ డాట్ ఇన్ / నోటీస్ కేటగిరి / రిక్రూట్‌మెంట్ లింక్‌లో వివరాలు పొందుపరిచారని పేర్కొన్నారు. నియమ నిబంధనలు అనుసరించి జిల్లా పౌరసరఫరా మేనేజర్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

జంగారెడ్డిగూడెం: రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై చికిత్స పొందుతూ ఓ వ్యక్తి గురువారం మృతి చెందినట్లు ఎస్సై ఎం.సాగర్‌బాబు చెప్పారు. జంగారెడ్డిగూడెంకు చెందిన చిట్రా గోతియ్య అనే వృద్ధుడు బుధవారం ఉదయం చిన్న కుమారుడి ఇంటికి నడుచుకుంటూ వెళుతున్నాడు. బుట్టాయగూడెం రోడ్‌లోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్దకు వచ్చేసరికి ఇతనిని వెనుక నుంచి లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గోతియ్యను స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు చిట్రా ఏడుకొండలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రెండు వేర్వేరు అగ్నిప్రమాదాలు

సాక్షి, భీమవరం: పట్టణంలో గురువారం రెండు వేర్వేరు అగ్నిప్రమాదాల్లో సుమారు రూ.2.50 లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్లు ఏడీఎఫ్ఓ సీహెచ్ సూర్యప్రకాశరావు తెలిపారు. భీమవరం రైల్వే జంక్షన్ సమీపంలోని బి.ప్రసాద్‌కు చెందిన వాషింగ్ మెషీన్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయింది. అలాగే చినరంగనిపాలెంలో జి.రమణరాజుకు చెందిన కెమికల్ గోడౌన్‌లో మంటలు వ్యాపించి రూ.2 లక్షలు ఆస్తినష్టం వాటిల్లిందన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం



బాధితులకు సాయం అందిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

తణుకు అర్బన్: అగ్నిప్రమాద బాధితులను అన్నివిధాలా ఆదుకుంటామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు 2వ వార్డు శివాలయం ప్రాంతంలో తాటాకిళ్లు దగ్ధం కాగా గురువారం బాధితులను ఆయన పరామర్శించారు. తాటాకింట్లో నివాసముంటున్న ఐదు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున మంత్రి కారుమూరి సొంత నిధుల నుంచి రూ.25 వేలు అందజేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన బియ్యం, నగదుకు అదనంగా మరో 100 కిలోల బియ్యం అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రెండు ఇంటి రుణాలు మంజూరు చేయాల్సిందిగా హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఆర్ఐ భవాని, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, చేనేత కార్పొరేషన్ మాజీ చైర్మన్ వావిలాల సరళాదేవి, వార్డు నాయకులు సంగిరెడ్డి శ్రీనివాస్, రంభ నాగేశ్వరరావు, కర్రి గంగాధర అప్పారావు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

- భార్యకు తీవ్ర గాయాలు
- బైక్‌పై వెళుతుండగా పూళ్ల శివారులో ఘటన



మృతుడు చవల సత్యనారాయణ (ఫైల్)

భీమడోలు: పూళ్ల – కైకరం మధ్య జాతీయ రహదారిపై బైక్‌ను లారీ ఢీకొన్న ఘటనలో భర్త మృతి చెందగా, భార్యకు తీవ్రగాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. టి.నరసాపురం మండలం సాయంపాలెంకు చెందిన భార్యభర్తలు చవల సత్యనారాయణ (50), నాగమణి బైక్‌పై వ్యక్తిగత పని నిమిత్తం తాడేపల్లిగూడెం వెళుతున్నారు. పూళ్ల శివారు ఇందిరమ్మ కాలనీ వద్దకు వచ్చేసరికి తాడేపల్లిగూడెం వైపు చేపల లోడు లారీ అతివేగంగా వెళుతూ వీరి బైక్‌ను వెనుక నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలకు తీవ్రగాయాలు కాగా, వీరిని చికిత్స నిమిత్తం హైవే అంబులెన్స్‌లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తలకు బలమైన గాయంతో తీవ్ర రక్తస్రావంతో ఉన్న చవ్వల సత్యనారాయణను వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. భార్యకు చికిత్స అందిస్తున్నారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నాడు. భీమడోలు ఎస్సై చావా సురేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి కృషి



ఆచంటలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: ఆచంట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు మాజీ మంత్రి, ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం ఆచంటలో రూ.31 లక్షలతో చేపట్టిన పనులను, పెదపేటలో ఎస్సీ కమ్యూనిటీ, కాపులపాలెంలో కాపులు, ఉప్పర, నాయీబ్రాహ్మణ, విశ్వ బ్రాహ్మణ, దేవాంగులు కమ్యూనిటీ భవన నిర్మాణాలకు గురువారం ఆయన స్థలాలను పరిశీలించారు. సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్, గ్రామ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, ఉప సర్పంచ్ అడ్డాల పెద్దిరాజు, పంచాయతీ సభ్యులు కప్పల భారతి, నిమ్మన సత్యనారాయణ, ద్వార పెద్దిరాజు, గొట్టుముక్కల యోసోబు, ఆచంటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ నెక్కంటి రామలింగేశ్వరరావు ఆయన వెంట ఉన్నారు.

జాతీయ సెమినార్‌లో ఇంగ్లిష్ టీచర్ ప్రతిభ



నాగలక్ష్మికి సర్టిఫికెట్ అందిస్తున్న ప్రతాప్‌రెడ్డి

నరసాపురం : జాతీయ సెమినార్‌లో నరసాపురం 10వ వార్డు మున్సిపల్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయిని వీఎస్ఎస్ నాగలక్ష్మి ప్రతిభ చూపించింది. ఎన్‌సీఈఆర్టీ, ఎస్ఈఆర్‌ఐఈ వారు మేఘాలయలో జాతీయస్థాయి రీసెర్చ్ పేపర్ ప్రెజెంటేషన్ పోటీలు నిర్వహించారు. దేశం మొత్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 471 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. అయితే ఏపీ నుంచి వీఎస్ఎస్ నాగలక్ష్మి మాత్రమే పాల్గొనడమే కాకుండా ఆమె ఇచ్చిన పేపర్ ప్రెజెంటేషన్ బహుమతిని గెలుచుకోవడం విశేషం. నాగలక్ష్మి స్టోరీ టెల్లింగ్ ద్వారా విద్యార్థులకు ఇంగ్లిష్ గ్రామర్ నేర్పించడం ఎలా అనే అంశంపై ఇచ్చిన పేపర్ ప్రెజెంటేషన్ పలువురి మన్నన పొందింది. మేఘాలయలో టీచర్ నాగలక్ష్మిని ఎన్‌సీఈఆర్టీ సంస్థ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి సర్టిఫికెట్‌తో సత్కరించారు.

గంజాయి రవాణాపై నిఘా

ఏలూరు టౌన్: గంజాయి రవాణాపై రైల్వే పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. విజయవాడ రైల్వే పోలీస్ ఇన్‌స్పెక్టర్, సివిల్ పోలీసులు, జీఆర్‌పీ సిబ్బంది గురువారం ఏలూరులోని రైల్వేస్టేషన్ ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. హమాలీలు, సరుకు రవాణా చేసే సంస్థలు, ఇతర సిబ్బందికి గంజాయి రవాణా, బాలికల అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. రైళ్లను, పార్శిల్ కార్యాలయం, అనుమానితుల లగేజ్‌ను తనిఖీ చేశారు. సీఐ సాయినాథ్ మాట్లాడుతూ రైల్వే శాఖ రైళ్లు, పార్శిల్ సర్వీసుల్లో గంజాయి రవాణా జరగకుండా నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. గంజాయి, బాలికల అక్రమ రవాణాపై విజయవాడ రైల్వే సీఐ సాయినాథ్ సెల్ 94406 27545, ఆర్‌పీఎఫ్ కమాండర్ శంకరరావు 97013 73723, జీఆర్‌పీ ఎస్సై నరసింహారావు 94406 27527కు, డయల్ 100, రైల్వే హెల్ప్ లైన్ 139, జీఆర్‌పీ హెల్ప్‌లైన్ 1512కు ఫోన్ చేసి తెలియజేయాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం

31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
Tele No.0891-2957045, E mail : ro2.drtvpatnam@gmail.com

ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన

(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 52(2) చూడుము)

ఓ.ఎ.నెం.775/2015లోని ఆర్.పి.నెం.298/2017

ఐడిబిఐ బ్యాంక్ లి., దానవాయిపేట బ్రాంచ్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా మరియు శ్రీ మూదాస్ జగదీష్ మరియు ఇతరులు మధ్యనున్న ఓ.ఎ.నెం.775/2015నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్సియల్ సంస్థల ఋణ బకాయిల వసూలు చట్టం 1993 యొక్క 19(22) విభాగం పరిధిలో మహారాజశ్రీ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ వారిచే రికవరీ సర్టిఫికెట్ తేది.10.07.2017 జారీచేయబడినది మరియు దానిని అమలుపరచు నిమిత్తం పంపబడినది.

2. రికవరీ సర్టిఫికేట్‌లో సూచించిన రూ.3,55,14,415/- (అక్షరాల మూడు కోట్ల యాభై అయిదు లక్షల పద్నాలుగు వేల నాలుగు వందల పదిహేను రూపాయలు మాత్రమే)తో పాటు వడ్డీ, ఖర్చులు వగైరాలు ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ (ఋణగ్రహీతలు) నుండి వసూలు చేయుటకు ఆర్.పి.నెం.298/2017 నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(సిడి-1) శ్రీ మూదాస్ జగదీష్, తండ్రి: కేశవులు, డి.నెం.5-6-137/1/31, కూకట్‌పల్లి, హైదరాబాద్,
(సిడి-2) శ్రీ కోట శేఖర్, తండ్రి: కె.నరసింహ, డి.నెం.14-3-316/25, లక్ష్మీనారాయణటాగ్, గోషామహల్, హైదరాబాద్
(సిడి-3) శ్రీ కేసరి విజయకుమార్, తండ్రి: కె.విఠల్ రావు, డి.నెం.18-7-846/50, గౌలిపుర, హైదరాబాద్,
(సిడి-4) శ్రీ మహమ్మద్ మఖసూద్ అలీ, తండ్రి: అబ్దుల్ హమీద్, డి.నెం.1-3, జమీల్‌పూర్, రంగారెడ్డి జిల్లా,
(సిడి-5) శ్రీ పిన్నంరాజు వెంకట శ్రీనివాస రాజు, తండ్రి: పి.వెంకట సుబ్బరాజు, డి.నెం.5-283, జెపిఎస్ నగర్, ముక్తా మహబూబ్‌పేట, హైదరాబాద్.
(సిడి-6) శ్రీ సరిపల్లి వెంకటేశ్వరరాజు, తండ్రి: ఎస్.అచ్యుతరామరాజు, డి.నెం.1-80, రాయలం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా.

3. **తేది.31-12-2022 (తేది.31-12-2022 వరకు వడ్డీ లెక్కించబడినది) నాటికి రూ.8,49,03,948.12 పై. + తదుపరి వడ్డీ కాస్ట్స్** మరియు ఇతర ఖర్చులు నుండి రికవరీ ప్రొసీడింగ్స్ కొరకు మినహాయించి సంతృప్తి భాగంలో ప్రకారం చెల్లించవలసియున్నది.

4. సర్టిఫికెట్ డెటార్స్, షెడ్యూల్డ్ ఆస్తులు క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరిచిన వెబ్‌సైట్: **https://www.bankeauctions.com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించబడినది. ఇ-వేలం తేదీ, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరు తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంపు మొత్తం వేలం సమయం ప్రతి ఐటమ్/షెడ్యూలు దిగువ సూచించబడినది.

బిడ్లు దాఖలుకు ఆఖరు తేది : 09.03.2023 (సా॥4.00 గం॥ల వరకు) ఇ-వేలం తేది : 13.03.2023

షెడ్యూల్ & ఐటమ్ నెంబు	ఆస్తి విస్తీర్ణం & ప్లాటు నెం. వివరములు	రిజర్వు ధర (రూ.)	బయానా (రూ.)	బిడ్డుపెంచవలసిన మొత్తం రూ.	వేలం సమయం
ఐటమ్ నెం.1 షెడ్యూల్-సి	1790.8 చ॥గ॥లు (ప్లాటు నెం.6 నుండి 12 వరకు)	89,54,000/-	8,95,400/-	10,000/-	ఉ॥11.00 గం॥ల నుండి మ॥02.00 గం॥ల వరకు
ఐటమ్ నెం.2 షెడ్యూల్-సి	1597.2 చ॥గ॥లు (ప్లాటు నెం.28ఎ, 44 నుండి 46 వరకు)	79,86,000/-	7,98,600/-	10,000/-	
ఐటమ్ నెం.3 షెడ్యూల్-సి	2274.8 చ॥గ॥లు (ప్లాటు నెం.58 నుండి 63 వరకు)	1,13,74,000/-	11,37,400/-	10,000/-	
ఐటమ్ నెం.4 షెడ్యూల్-సి	1210 చ॥గ॥లు (ప్లాటు నెం.55,56 & 68సి వరకు)	60,50,000/-	6,05,000/-	10,000/-	
ఐటమ్ నెం.1 షెడ్యూల్-డి	242 చ॥గ॥లు (ప్లాటు నెం.3)	10,89,000/-	1,08,900/-	10,000/-	
ఐటమ్ నెం.2 షెడ్యూల్-డి	242 చ॥గ॥లు (ప్లాటు నెం.5)	10,89,000/-	1,08,900/-	10,000/-	
ఐటమ్ నెం.3 షెడ్యూల్-డి	242 చ॥గ॥లు (ప్లాటు నెం.12)	10,89,000/-	1,08,900/-	10,000/-	
ఐటమ్ నెం.4 షెడ్యూల్-డి	148.58 చ॥గ॥లు (ప్లాటు నెం.20)	6,68,600/-	66,860/-	10,000/-	
ఐటమ్ నెం.5 షెడ్యూల్-డి	186 చ॥గ॥లు (ప్లాటు నెం.26)	8,37,000/-	83,700/-	10,000/-	
ఐటమ్ నెం.6 షెడ్యూల్-డి	186 చ॥గ॥లు (ప్లాటు నెం.27)	8,37,000/-	83,700/-	10,000/-	
ఐటమ్ నెం.7 షెడ్యూల్-డి	260.39 చ॥గ॥లు (ప్లాటు నెం.30)	11,71,800/-	1,17,180/-	10,000/-	
ఐటమ్ నెం.8 షెడ్యూల్-డి	227 చ॥గ॥లు (ప్లాటు నెం.36)	10,21,500/-	1,02,150/-	10,000/-	
ఐటమ్ నెం.9 షెడ్యూల్-డి	150.52 చ॥గ॥లు (ప్లాటు నెం.37)	6,77,400/-	67,740/-	10,000/-	
ఐటమ్ నెం.10 షెడ్యూల్-డి	231.83 చ॥గ॥లు (ప్లాటు నెం.40)	10,43,500/-	1,04,350/-	10,000/-	
ఐటమ్ నెం.11 షెడ్యూల్-డి	231.83 చ॥గ॥లు (ప్లాటు నెం.41)	10,43,500/-	1,04,350/-	10,000/-	
ఐటమ్ నెం.12 షెడ్యూల్-డి	231.83 చ॥గ॥లు (ప్లాటు నెం.42)	10,43,500/-	1,04,350/-	10,000/-	
ఐటమ్ నెం.13 షెడ్యూల్-డి	235.22 చ॥గ॥లు (ప్లాటు నెం.43)	10,58,500/-	1,05,850/-	10,000/-	
ఐటమ్ నెం.14 షెడ్యూల్-డి	283.62 చ॥గ॥లు (ప్లాటు నెం.48)	12,76,300/-	1,27,630/-	10,000/-	
ఐటమ్ నెం.1 షెడ్యూల్-ఇ	256.03 చ॥గ॥లు (ప్లాటు నెం.16)	11,52,000/-	1,15,200/-	10,000/-	
ఐటమ్ నెం.2 షెడ్యూల్-ఇ	280.72 చ॥గ॥లు (ప్లాటు నెం.17)	12,63,200/-	1,26,320/-	10,000/-	
ఐటమ్ నెం.3 షెడ్యూల్-ఇ	260.39 చ॥గ॥లు (ప్లాటు నెం.28)	11,71,800/-	1,17,180/-	10,000/-	
ఐటమ్ నెం.4 షెడ్యూల్-ఇ	256.52 చ॥గ॥లు (ప్లాటు నెం.47)	11,54,400/-	1,15,440/-	10,000/-	
ఐటమ్ నెం.5 షెడ్యూల్-ఇ	435.6 చ॥గ॥లు	19,60,200/-	1,96,020/-	10,000/-	
ఐటమ్ నెం.1 షెడ్యూల్-ఎఫ్	242 చ॥గ॥లు (ప్లాటు నెం.2)	10,89,000/-	1,08,900/-	10,000/-	
ఐటమ్ నెం.2 షెడ్యూల్-ఎఫ్	242 చ॥గ॥లు (ప్లాటు నెం.8)	10,89,000/-	1,08,900/-	10,000/-	
ఐటమ్ నెం.3 షెడ్యూల్-ఎఫ్	242 చ॥గ॥లు (ప్లాటు నెం.9)	10,89,000/-	1,08,900/-	10,000/-	
ఐటమ్ నెం.4 షెడ్యూల్-ఎఫ్	210.54 చ॥గ॥లు (ప్లాటు నెం.18)	9,47,400/-	94,740/-	10,000/-	
ఐటమ్ నెం.5 షెడ్యూల్-ఎఫ్	148.58 చ॥గ॥లు (ప్లాటు నెం.21)	6,68,600/-	66,860/-	10,000/-	
ఐటమ్ నెం.6 షెడ్యూల్-ఎఫ్	185.85 చ॥గ॥లు (ప్లాటు నెం.22)	8,36,300/-	83,630/-	10,000/-	
ఐటమ్ నెం.7 షెడ్యూల్-ఎఫ్	186 చ॥గ॥లు (ప్లాటు నెం.23)	8,37,000/-	83,700/-	10,000/-	
ఐటమ్ నెం.8 షెడ్యూల్-ఎఫ్	260.39 చ॥గ॥లు (ప్లాటు నెం.31)	11,71,800/-	1,17,180/-	10,000/-	
ఐటమ్ నెం.9 షెడ్యూల్-ఎఫ్	353.32 చ॥గ॥లు (ప్లాటు నెం.38)	15,90,000/-	1,59,000/-	10,000/-	
ఐటమ్ నెం.10 షెడ్యూల్-ఎఫ్	230.38 చ॥గ॥లు (ప్లాటు నెం.39)	10,36,700/-	1,03,670/-	10,000/-	
ఐటమ్ నెం.11 షెడ్యూల్-ఎఫ్	249.26 చ॥గ॥లు (ప్లాటు నెం.44)	11,21,700/-	1,12,170/-	10,000/-	
ఐటమ్ నెం.12 షెడ్యూల్-ఎఫ్	319.44 చ॥గ॥లు (ప్లాటు నెం.49)	14,37,500/-	1,43,750/-	10,000/-	
ఐటమ్ నెం.1 షెడ్యూల్-జి	242 చ॥గ॥లు (ప్లాటు నెం.10)	10,89,000/-	1,08,900/-	10,000/-	
ఐటమ్ నెం.2 షెడ్యూల్-జి	242 చ॥గ॥లు (ప్లాటు నెం.11)	10,89,000/-	1,08,900/-	10,000/-	
ఐటమ్ నెం.3 షెడ్యూల్-జి	322.34 చ॥గ॥లు (ప్లాటు నెం.33)	14,50,600/-	1,45,060/-	10,000/-	
ఐటమ్ నెం.4 షెడ్యూల్-జి	269.1 చ॥గ॥లు (ప్లాటు నెం.34)	12,11,000/-	1,21,100/-	10,000/-	

వేలం యొక్క సమయం: వేలం సమయం ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజు నందు 5 నిముషాలు పొడిగింపుతో సూచించబడినది అనగా వేలం ముగిసే లోగా బిడ్‌వేసినట్లయితే ఇ-వేలం ముగింపు సమయం 5 నిమిషాలు పొడిగించబడును.

5. సర్వీసు ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీసు ప్రొవైడర్ వివరములు: **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వారు: శ్రీ ధరణి కృష్ణ, సంప్రదించవలసిన నెం. 9948182222, E-Mail id: andhra@c1india.com.**

6. ఆసక్తి గల బిడ్డర్లు/పాల్గొనువారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగా తెలియజేయడమైనది మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ మొదలగు వాటి కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించవలసిందిగా సలహాయీయడమైనది.

7. ఆసక్తి గల బిడ్డర్లు/పాల్గొనువారు ఇ.ఎమ్.డి సొమ్మును **ఆర్.టి.జి.యస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా అకౌంట్ నెం.09434915010014, అకౌంట్ పేరు: ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, బ్యాంక్ & బ్రాంచ్: ఐడిబిఐ బ్యాంక్, దానవాయిపేట బ్రాంచ్, IFSC Code: IBKL0000094**నకు జమ చేయవలెను మరియు బిడ్ ఫారంలను పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరుతేదీ లోపల ఆన్‌లైన్‌లో సమర్పించవలెను మరియు పూర్తిచేసిన స్వీయ ధృవీకరించబడిన కాపీలు, బిడ్ ఫారమ్స్‌ను పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్ మరియు ఇ.ఎమ్.డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకం దారునకు రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా **తేది.10.03.2023 సా॥4.00 గం॥లలోపు** అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

8. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు వేలం పూర్తి నియమ నిబంధనలు, విచారణలు, మార్గదర్శకత్వం, షెడ్యూలు ఆస్తి తనిఖీ, దస్తావేజులు మరియు ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేట్స్ పరిశీలించుటకు, షెడ్యూల్ ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ కె.వి.కృష్ణయ్య, డిజిఎం, & బ్రాంచ్ హెడ్ (సంప్రదించవలసిన నెం.9703200556, ఫోన్ నెం.08832433336)** బ్రాంచి ఈ-మెయిల్ ఐడి: **rb094@idbi.co.in** వారిని సంప్రదించవలెను. దిగువ సంతకందారు సఫలీకృత బిడ్డరు పేరున అమ్మకం నిర్ధారణ చేసిన తరువాత సదరు విజేత అయిన బిడ్డరుకు బ్యాంకు యొక్క బ్రాంచ్ హెడ్ ఆస్తిని మరియు దానికి సంబంధించిన టైటిల్ డీడ్ డాక్యుమెంట్స్‌ను (క్రింద పేర్కొన్న వరుస నెం.8ఎ, 8బి, 8సి & 8డి పట్ల పేర్కొన్న నిబంధనలకు మరియు షరతులకు లోబడి) అందజేస్తారు.

8ఎ) వేలం కోసం ఉంచిన ఆస్తులు 2018 నాటి ఎఫ్ఐఆర్ నెం.ఆర్‌సి 02 (ఎ) ప్రకారం, సిబిఐ, ఎసిబి, విశాఖపట్నం దర్యాప్తులో ఉన్నాయని మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, విశాఖపట్నం విచారణలో ఉన్నాయని ఆసక్తి ఉన్న బిడ్డర్లు గమనించవలసిందిగా కోరడమైనది.

8బి) సిబిఐ, ఎసిబి, విశాఖపట్నం 26-04-2018 & 06-07-2021 నాటి లేఖ ప్రకారం సిబిఐ నుండి నిర్దిష్ట అనుమతి లేకుండా ఒరిజినల్ టైటిల్ డీడ్‌లను విడుదల చేయవద్దని బ్యాంకుకు సూచించారు. అయితే, వేలంలో విజయవంతమైన కొనుగోలుదారు పేరు మీద ఎస్.ఆర్.ఓలో సేల్ సర్టిఫికెట్‌ను నమోదు చేయడానికి సమ్మతి తెలిపియున్నారు.

8సి) ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, విశాఖపట్నం 08-06-2018 నాటి లేఖ ప్రకారం తనఖా పెట్టబడిన / తాకట్టు పెట్టిన ఆస్తుల యొక్క ఒరిజినల్ ఆస్తి పత్రాలను బ్యాంక్ సంరక్షణలో ఉంచాలని మరియు వారి సమ్మతి లేకుండా విడుదల చేయవద్దని బ్యాంకుకు సూచించారు.

8డి) 2018 ఎఫ్ఐఆర్ నెంబర్ ఆర్‌సి 02 (ఎ)లో సంబంధిత విచారణకు సంబంధించి ఒరిజినల్ టైటిల్ డీడ్‌లు సిబిఐ వద్ద ఉన్నాయి.

ఆస్తి యొక్క వివరములు: షెడ్యూలు:

షెడ్యూల్-సి: II.6వ డిఫెండెంట్ కు చెందిన ఆస్తి. డాక్యుమెంట్ నెం.8959/2010, రిజిస్టర్డ్ యస్ఆర్ఓ, గనుపూడి ప్రకారం: ఐటమ్ నెం.1: పాలకోడేరు మండలం, గొరగనంపూడి గ్రామ పంచాయితీ, సమీప డి.నెం.1-54, లేఅవుట్ ప్రకారం ఆర్‌యస్ నెం.149/1లోని 2.72 1/2 సెంట్లులో ఎ.0.58లో ఎ.0.16లో, 1790.8 చ॥గ॥లకు సమానమైన ఎ.0.37 సెంట్లులో గల ప్లాటు నెంబ.6 నుండి 12 వరకు. ఆర్.యస్ నెం.149/2లోని ఎ.0.92 సెంట్లులో ఎ.0.76 సెంట్లు, ఆర్‌యస్ నెం.149/4లోని ఎ.0.76 సెంట్లు, ఆర్‌యస్ నెం.149/5లోని ఎ.0.42 సెంట్లు, ఆర్‌యస్ నెం.149/8లోని ఎ.0.47 సెంట్లులో ఎ.0.32 1/2 సెంట్లు మరియు ఆర్‌యస్.నెం.149/9లోని ఎ.0.24 సెంట్లు మరియు బోదె ఎ.0.04 సెంట్లు, **హద్దులు: తూర్పు:** 30 అ॥ల వెడల్పు రోడ్డు (ఈ ఆస్తిలో 15 అ॥లు మరియు ఇతరుల ఆస్తిలో 15 అ॥లు), **దక్షిణం:** కుక్కల సంధ్య గారి ప్లాటు నెం.13, **పడమర:** వంపన విశ్వేశ్వరరావు మరియు సోదరుల యొక్క భూమి, **ఉత్తరం:** కొంగెర్ల గణపతి గారిచే కొనుగోలు చేసిన ఆర్‌యస్ నెం.134/2 ఆఫ్రికెంట్ స్థలం.

ఐటమ్ నెం.2: పాలకోడేరు మండలం, గొరగనంపూడి గ్రామ పంచాయితీ, సమీప డి.నెం.1-54, లేఅవుట్ ప్రకారం ఆర్‌యస్ నెం.149/1లోని 2.72 1/2 సెంట్లులో ఎ.0.58లో ఎ.0.18లో, 1597.0 చ॥గ॥లకు సమానమైన ఎ.0.33 సెంట్లులో గల ప్లాటు నెంబ.28ఎ, 44, 45 మరియు 46. ఆర్.యస్ నెం.149/2లోని ఎ.0.92 సెంట్లులో ఎ.0.76 సెంట్లు, ఆర్‌యస్ నెం.149/4లోని ఎ.0.76 సెంట్లు, ఆర్‌యస్ నెం.149/5లోని ఎ.0.42 సెంట్లు, ఆర్‌యస్ నెం.149/8లోని ఎ.0.47 సెంట్లులో ఎ.0.32 1/2 సెంట్లు మరియు ఆర్‌యస్.నెం.149/9లోని ఎ.0.24 సెంట్లు మరియు బోదె ఎ.0.04 సెంట్లు. **హద్దులు: తూర్పు:** 30 అ॥ల వెడల్పు రోడ్డు (ఈ ఆస్తిలో 15 అ॥లు మరియు ఇతరుల ఆస్తిలో 15 అ॥లు), **దక్షిణం:** కలిదిండి రామరాజు మొదలగు వారి భూమి, **పడమర:** వంపన భద్రయ్య మొదలగు వారి భూమి, **ఉత్తరం:** శీలబోయిన శ్రీనివాసరావు మరియు నంబూలదేవి గారి ప్లాటు నెం.43 మరియు 28లోని స్థలం.

ఐటమ్ నెం.3: పాలకోడేరు మండలం, గొరగనంపూడి గ్రామ పంచాయితీ, సమీప డి.నెం.1-54, లేఅవుట్ ప్రకారం ఆర్‌యస్ నెం.149/1లోని 2.72 1/2 సెంట్లులో ఎ.0.58లో ఎ.0.18లో, 2274.8 చ॥గ॥లకు సమానమైన ఎ.0.47 సెంట్లులో గల ప్లాటు నెంబ.58 నుండి 63, ఆర్.యస్ నెం.149/2లోని ఎ.0.92 సెంట్లులో ఎ.0.76 సెంట్లు, ఆర్‌యస్ నెం.149/4లోని ఎ.0.76 సెంట్లు, ఆర్‌యస్ నెం.149/5లోని ఎ.0.42 సెంట్లు, ఆర్‌యస్ నెం.149/8లోని ఎ.0.47 సెంట్లులో ఎ.0.32 1/2 సెంట్లు మరియు ఆర్‌యస్.నెం.149/9లోని ఎ.0.24 సెంట్లు మరియు బోదె ఎ.0.04 సెంట్లు. **హద్దులు: తూర్పు:** పంట బోదె, **దక్షిణం:** కలిదిండి రామరాజు మొదలగు వారి భూమి, **పడమర:** 30 అ॥ల వెడల్పు రోడ్డు (ఈ ఆస్తిలో 15 అ॥లు మరియు ఇతరుల ఆస్తిలో 15 అ॥లు), **ఉత్తరం:** చిక్కు వెంకట రమణ గారి ప్లాటు నెం.57లోని స్థలం.

ఐటమ్ నెం.4: పాలకోడేరు మండలం, గొరగనంపూడి గ్రామ పంచాయితీ, సమీప డి.నెం.1-54, లేఅవుట్ ప్రకారం ఆర్‌యస్ నెం.149/1లోని 2.72 1/2 సెంట్లులో ఎ.0.58లో ఎ.0.18లో 1210 చ॥గ॥లకు సమానమైన ఎ.0.25 సెంట్లులో గల ప్లాటు నెంబ.55, 56 మరియు 68సి. ఆర్.యస్ నెం.149/2లోని ఎ.0.92 సెంట్లులో ఎ.0.76 సెంట్లు, ఆర్‌యస్ నెం.149/4లోని ఎ.0.76 సెంట్లు, ఆర్‌యస్ నెం.149/5లోని ఎ.0.42 సెంట్లు, ఆర్‌యస్ నెం.149/8లోని ఎ.0.47 సెంట్లులో ఎ.0.32 1/2 సెంట్లు మరియు ఆర్‌యస్.నెం.149/9లోని ఎ.0.24 సెంట్లు మరియు బోదె ఎ.0.04 సెంట్లు. **హద్దులు: తూర్పు:** ఆర్‌యస్ నెం.149/6 లోని స్థలం, **దక్షిణం:** చిక్కు వెంకట రమణ గారి ప్లాటు నెం.57లోని స్థలం, **పడమర:** 30 అ॥ల వెడల్పు రోడ్డు (ఈ ఆస్తిలో 15 అ॥లు మరియు ఇతరుల ఆస్తిలో 15 అ॥లు), **ఉత్తరం:** మధిర మల్లేశ్వరశాస్త్రిగారి ప్లాటు నెం.54లోని స్థలం కొంతమేర మరియు కొంగెర్ల గణపతి గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.68-బిలోని ఆఫ్రికెంట్ స్థలం కొంతమేర

పాలకోడేరు మండలం, గొరగనంపూడి గ్రామ పంచాయితీ, సమీప డి.నెం.1-54, లేఅవుట్ ప్రకారం ఆర్‌యస్ నెం.149/1, 2, 4, 5, 8 మరియు 9లోని ప్లాటు నెం.6 నుండి 12, 28ఎ, 44, 45, 46, 55, 56, 58 నుండి 63, 68 సిలోని గనుపూడి యస్ఆర్ఓ., తేది:01-10-2007 ప్రకారం గల 6872.8 చ॥గ॥ల ఖాళీ స్థలం.

షెడ్యూల్-డి: III.6వ డిఫెండెంట్ కు చెందిన ఆస్తి. డాక్యుమెంట్ నెం.3310/2010, రిజిస్టర్డ్ యస్ఆర్ఓ. ఆకివీడు ప్రకారం: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ఆకివీడు గ్రామం, సమీప డి.నెం.11-74, రీజనల్ జాయింట్ డైరెక్టర్, టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్, రాజమండ్రి వారి ప్రకారం ఆకివీడు గ్రామ పంచాయితీ, ఆర్‌యస్ నెం.498/1లోని ఎ.2.67 సెంట్లులో ఎ.0.40 సెంట్లు, ఆర్‌యస్ నెం.498/4లోని ఎ.0.26 సెంట్లు, ఆర్‌యస్ నెం.498/5లోని ఎ.0.81 సెంట్లులో తూర్పువైపు ఎ.0.74 సెంట్లు, ఆర్‌యస్ నెం.498/6లోని ఎ.1.03 సెంట్లు మరియు ఆర్‌యస్ నెం.498/7లోని ఎ.0.24 సెంట్లులో గల ఓపెన్ రెసిడెన్షియల్ ప్లాట్లు.

ఐటమ్ నెం.1: ప్లాటు నెం.3 లోని ఎ.0.05 సెంట్లుకు సమానమైన 242 చ॥గ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కొనుగోలుదారుని యొక్క ప్లాటు నెం.2లోని స్థలం, **పడమర:** తోట వెంకన్న బాబు మొదలగు వారి భూమి, **ఉత్తరం:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.45 స్థలం.

ఐటమ్ నెం.2: ప్లాటు నెం.5 లోని ఎ.0.05 సెంట్లుకు సమానమైన 242 చ॥గ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.4 స్థలం, **పడమర:** తోట వెంకన్న బాబు మొదలగు వారి భూమి, **ఉత్తరం:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.6 స్థలం.

ఐటమ్ నెం.3: ప్లాటు నెం.12 లోని ఎ.0.05 సెంట్లుకు సమానమైన 242 చ॥గ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కొనుగోలుదారుని యొక్క ప్లాటు నెం.11లోని స్థలం, **పడమర:** తోట వెంకన్న బాబు మొదలగు వారి భూమి, **ఉత్తరం:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.13 స్థలం.

ఐటమ్ నెం.4: ప్లాటు నెం.20 లోని 148.58 చ॥గ॥లకు సమానమైన 123 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: దిగువతెలిపిన ఐటమ్ నెం.9లోని స్థలం **దక్షిణం:** వల్లమూడి భానుమతి ప్లాటు నెం.19లోని స్థలం, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** కొనుగోలు దారుని ప్లాటు నెం.21లోని స్థలం.

ఐటమ్ నెం.5: ప్లాటు నెం.26 లోని 186 చ॥గ॥లకు సమానమైన 154 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: దిగువతెలిపిన ఐటమ్ నెం.13లోని స్థలం **దక్షిణం:** వల్లమూడి భానుమతి ప్లాటు నెం.25లోని స్థలం, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** కొనుగోలు దారుని ప్లాటు నెం.27లోని స్థలం.

ఐటమ్ నెం.6: ప్లాటు నెం.27 లోని 186 చ॥గ॥లకు సమానమైన 154 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: కొనుగోలుదారుడు ఆరేటి రామకృష్ణ ప్రకాష్ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.44 స్థలం, **దక్షిణం:** దిగువ తెలిపిన ఐటమ్ నెం.5లోని స్థలం, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** కొనుగోలుదారుడు వడుపు గోపాల్ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.28 స్థలం

ఐటమ్ నెం.7: ప్లాటు నెం.30 లోని 260.39 చ॥గ॥లకు సమానమైన 216 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: కొనుగోలుదారుడు వడుపు గోపాల్ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.47, **దక్షిణం:** వాదపల్లి జగన్‌మోహన్‌రావుగారి ప్లాటు నెం.29, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** కొనుగోలుదారుడు ఆరేటి రామకృష్ణ ప్రకాష్ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.31.

ఐటమ్ నెం.8: ప్లాటు నెం.36 లోని 227 చ॥గ॥లకు సమానమైన 188 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.35, **పడమర:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.19 స్థలం, **ఉత్తరం:** దిగువతెలిపిన ఐటమ్ నెం.9.

ఐటమ్ నెం.9: ప్లాటు నెం.37 లోని 150.52 చ॥గ॥లకు సమానమైన 125 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పైన తెలిపిన ఐటమ్ నెం.8, **పడమర:** పైన తెలిపిన ఐటమ్ నెం.4, **ఉత్తరం:** కొనుగోలుదారుడు ఆరేటి రామకృష్ణ ప్రకాష్ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.38 స్థలం.

ఐటమ్ నెం.10: ప్లాటు నెం.40 లోని 231.83 చ॥గ॥లకు సమానమైన 193 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కొనుగోలుదారుడు ఆరేటి రామకృష్ణ ప్రకాష్ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.39 స్థలం, **పడమర:** కొనుగోలుదారుడు ఆరేటి రామకృష్ణ ప్రకాష్ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.23 స్థలం, **ఉత్తరం:** దిగువతెలిపిన ఐటమ్ నెం.11.

ఐటమ్ నెం.11: ప్లాటు నెం.41 లోని 231.83 చ॥గ॥లకు సమానమైన 193 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** దిగువతెలిపిన ఐటమ్ నెం.12, **పడమర:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.24, **ఉత్తరం:** దిగువతెలిపిన ఐటమ్ నెం.12.

ఐటమ్ నెం.12: ప్లాటు నెం.42 లోని 231.83 చ॥గ॥లకు సమానమైన 193 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పైనతెలిపిన ఐటమ్ నెం.11, **పడమర:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.25 స్థలం, **ఉత్తరం:** దిగువతెలిపిన ఐటమ్ నెం.13.

ఐటమ్ నెం.13: ప్లాటు నెం.43 లోని 235.22 చ॥గ॥లకు సమానమైన ఎ.0.0486 సెంట్లుకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పైన తెలిపిన ఐటమ్ నెం.12, **పడమర:** పైన తెలిపిన ఐటమ్ నెం.5, **ఉత్తరం:** కొనుగోలుదారుడు ఆరేటి రామకృష్ణ ప్రకాష్ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.44.

ఐటమ్ నెం.14: ప్లాటు నెం.48 లోని 283.62 చ॥గ॥లకు సమానమైన ఎ.0.0586 సెంట్లుకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కొనుగోలుదారుడు వడుపు గోపాల్ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.47, **పడమర:** కొనుగోలుదారుడు ఆరేటి రామకృష్ణ ప్రకాష్ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.31, **ఉత్తరం:** కొనుగోలుదారుడు ఆరేటి రామకృష్ణ ప్రకాష్ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.49.

షెడ్యూల్-ఇ: IV.6వ డిఫెండెంట్ కు చెందిన ఆస్తి. డాక్యుమెంట్ నెం.3311/2010, రిజిస్టర్డ్ యస్ఆర్ఓ ఆకివీడు ప్రకారం: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ఆకివీడు గ్రామం, సమీప డి.నెం.11-74, రీజనల్ జాయింట్ డైరెక్టర్, టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్, రాజమండ్రి వారి ప్రకారం ఆకివీడు గ్రామ పంచాయితీ, ఆర్‌యస్ నెం.498/1లోని ఎ.2.67 సెంట్లులో ఎ.0.40 సెంట్లు, ఆర్‌యస్ నెం.498/4లోని ఎ.0.26 సెంట్లు, ఆర్‌యస్ నెం.498/5లోని ఎ.0.81 సెంట్లులో తూర్పువైపు ఎ.0.74 సెంట్లు, ఆర్‌యస్ నెం.498/6లోని ఎ.1.03 సెంట్లు మరియు ఆర్‌యస్ నెం.498/7లోని ఎ.0.24 సెంట్లులో గల ఓపెన్ రెసిడెన్షియల్ ప్లాట్లు.

ఐటమ్ నెం.1: ప్లాటు నెం.16 లోని 256.03 చ॥గ॥లకు సమానమైన 212.5 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** వాదపల్లి జగన్మోహన్ రావు గారి ప్లాటు నెం.15, **పడమర:** తోట వెంకన్న బాబు మరియు ఇతరుల యొక్క భూమి, **ఉత్తరం:** దిగువతెలిపిన ఐటమ్ నెం.2.

ఐటమ్ నెం.2: ప్లాటు నెం.17 లోని 280.72 చ॥గ॥లకు సమానమైన 233 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పైన తెలిపిన ఐటమ్ నెం.1, **పడమర:** వాదపల్లి జగన్మోహన్ రావు, వడుపు గోపాల్ గారి భూమి, **ఉత్తరం:** వాదపల్లి జగన్మోహన్ రావు గారి భూమి.

ఐటమ్ నెం.3: ప్లాటు నెం.28 లోని 260.39 చ॥గ॥లకు సమానమైన 216 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.45, **దక్షిణం:** కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.27, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** వాదపల్లి జగన్మోహన్ రావు గారి ప్లాటు నెం.29.

ఐటమ్ నెం.4: ప్లాటు నెం.47 లోని 256.52 చ॥గ॥లకు సమానమైన 213 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.45, **పడమర:** కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.30, **ఉత్తరం:** కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.48.

ఐటమ్ నెం.5: 435.6 చ॥గ॥లకు సమానమైన ఎ.0.09 సెంట్ల త్రికోణ స్థలంకు హద్దులు: తూర్పు: వడుపు గోపాల్ గారి స్థలం, **దక్షిణం:** తోట వెంకన్న మరియు ఇతరుల భూమి, **పడమర:** -లేదు-, **ఉత్తరం:** జగన్మోహన్‌రావు గారి భూమి కొంతమేర మరియు కాలువ కొంతమేర.

షెడ్యూల్-ఎఫ్: V.6వ డిఫెండెంట్ కు చెందిన ఆస్తి. డాక్యుమెంట్ నెం.3312/2010, రిజిస్టర్డ్ యస్ఆర్ఓ. ఆకివీడు ప్రకారం: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ఆకివీడు గ్రామం, సమీప డి.నెం.11-74, రీజనల్ జాయింట్ డైరెక్టర్, టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్, రాజమండ్రి వారి ప్రకారం ఆకివీడు గ్రామ పంచాయితీ, ఆర్‌యస్ నెం.498/1లోని ఎ.2.67 సెంట్లులో ఎ.0.40 సెంట్లు, ఆర్‌యస్ నెం.498/4లోని ఎ.0.26 సెంట్లు, ఆర్‌యస్ నెం.498/5లోని ఎ.0.81 సెంట్లులో తూర్పువైపు ఎ.0.74 సెంట్లు, ఆర్‌యస్ నెం.498/6లోని ఎ.1.03 సెంట్లు మరియు ఆర్‌యస్ నెం.498/7లోని ఎ.0.24 సెంట్లులో గల ఓపెన్ రెసిడెన్షియల్ ప్లాట్లు.

ఐటమ్ నెం.1: ప్లాటు నెం.2 లోని 242 చ॥గ॥లకు సమానమైన ఎ.0.05 సెంట్లుకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.1, **పడమర:** తోట వెంకన్న బాబు మొదలైన వారి భూమి, **ఉత్తరం:** కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.3.

ఐటమ్ నెం.2: ప్లాటు నెం.8 లోని 242 చ॥గ॥లకు సమానమైన ఎ.0.05 సెంట్లుకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.7 స్థలం, **పడమర:** తోట వెంకన్న బాబు మొదలైన వారి భూమి, **ఉత్తరం:** దిగువతెలిపిన ఐటమ్ నెం.3.

ఐటమ్ నెం.3: ప్లాటు నెం.9 లోని 242 చ॥గ॥లకు సమానమైన ఎ.0.05 సెంట్లుకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పైన తెలిపిన ఐటమ్ నెం.2, **పడమర:** తోట వెంకన్న బాబు మొదలైన వారి భూమి, **ఉత్తరం:** కొనుగోలుదారుడు ఆరేటి రత్నకుమారి గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.10.

ఐటమ్ నెం.4: ప్లాటు నెం.18 లోని 210.54 చ॥గ॥లకు సమానమైన 175 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.35, **దక్షిణం:** తోట వెంకన్న బాబు మొదలైన వారి భూమి, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.19.

ఐటమ్ నెం.5: ప్లాటు నెం.21 లోని 148.58 చ॥గ॥లకు సమానమైన 123 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: దిగువ తెలిపిన ఐటమ్ నెం.9, **దక్షిణం:** కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.27, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** దిగువ తెలిపిన ఐటమ్ నెం.6.

ఐటమ్ నెం.6: ప్లాటు నెం.22లోని 185.85 చ॥గ॥లకు సమానమైన 154.26 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: దిగువ తెలిపిన ఐటమ్ నెం.10, **దక్షిణం:** పైన తెలిపిన ఐటమ్ నెం.5, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** దిగువ తెలిపిన ఐటమ్ నెం.7.

ఐటమ్ నెం.7: ప్లాటు నెం.23లోని 186 చ॥గ॥లకు సమానమైన 154 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.40, **దక్షిణం:** పైన తెలిపిన ఐటమ్ నెం.6, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.24

ఐటమ్ నెం.8: ప్లాటు నెం.31లోని 260.39 చ॥గ॥లకు సమానమైన 216 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.48, **దక్షిణం:** కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.30, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.32

ఐటమ్ నెం.9: ప్లాటు నెం.38లోని 353.32 చ॥గ॥లకు సమానమైన 293 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.37, **పడమర:** పైన తెలిపిన ఐటమ్ నెం.5, **ఉత్తరం:** దిగువ తెలిపిన ఐటమ్ నెం.10.

ఐటమ్ నెం.10: ప్లాటు నెం.39లోని 230.38 చ॥గ॥లకు సమానమైన 191 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు మరియు పంటకాలువ తరువాత, **దక్షిణం:** పైన తెలిపిన ఐటమ్ నెం.9, **పడమర:** పైన తెలిపిన ఐటమ్ నెం.6, **ఉత్తరం:** కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.40.

ఐటమ్ నెం.11: ప్లాటు నెం.44లోని 249.26 చ॥గ॥లకు సమానమైన 207 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.43, **పడమర:** కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.27, **ఉత్తరం:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.45.

ఐటమ్ నెం.12: ప్లాటు నెం.49లోని 319.44 చ॥గ॥లకు సమానమైన 265 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.48, **పడమర:** వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.32, **ఉత్తరం:** వాదపల్లి జగన్మోహనరావు గారి ప్లాటు నెం.50.

షెడ్యూల్-జి: VI.6వ డిఫెండెంట్ కు చెందిన ఆస్తి. డాక్యుమెంట్ నెం.3313/2010, రిజిస్టర్డ్ యస్ఆర్ఓ. ఆకివీడు ప్రకారం: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ఆకివీడు గ్రామం, సమీప డి.నెం.11-74, రీజనల్ జాయింట్ డైరెక్టర్, టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్, రాజమండ్రి వారి ప్రకారం ఆకివీడు గ్రామ పంచాయితీ, ఆర్‌యస్ నెం.498/1లోని ఎ.2.67 సెంట్లులో ఎ.0.40 సెంట్లు, ఆర్‌యస్ నెం.498/4లోని ఎ.0.26 సెంట్లు, ఆర్‌యస్ నెం.498/5లోని ఎ.0.81 సెంట్లులో తూర్పువైపు ఎ.0.74 సెంట్లు, ఆర్‌యస్ నెం.498/6లోని ఎ.1.03 సెంట్లు మరియు ఆర్‌యస్ నెం.498/7లోని ఎ.0.24 సెంట్లులో గల ఓపెన్ రెసిడెన్షియల్ ప్లాట్లు.

ఐటమ్ నెం.1: ప్లాటు నెం.10లోని 242 చ॥గ॥లకు సమానమైన ఎ.0.05 సెంట్లుకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కొనుగోలుదారుడు ఆరేటి రామకృష్ణ ప్రకాష్ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.9, **పడమర:** తోట వెంకన్న బాబు మరియు ఇతరుల భూమి, **ఉత్తరం:** దిగువ తెలిపిన ఐటమ్ నెం.2.

ఐటమ్ నెం.2: ప్లాటు నెం.11లోని 242 చ॥గ॥లకు సమానమైన ఎ.0.05 సెంట్లుకు హద్దులు: తూర్పు: 20 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పైన తెలిపిన ఐటమ్ నెం.1, **పడమర:** తోట వెంకన్న బాబు మరియు ఇతరుల భూమి, **ఉత్తరం:** కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.12.

ఐటమ్ నెం.3: ప్లాటు నెం.33లోని 322.34 చ॥గ॥లకు సమానమైన 267.6 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.50, **దక్షిణం:** కొనుగోలుదారుడు వడుపు నాగ పద్మజ గారి నుండి కొనుగోలు చేసిన ప్లాటు నెం.32, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** దిగువ తెలిపిన ఐటమ్ నెం.4.

ఐటమ్ నెం.4: ప్లాటు నెం.34లోని 269.1 చ॥గ॥లకు సమానమైన 223 చ॥మీ॥లకు హద్దులు: తూర్పు: వాదపల్లి భానుమతి గారి ప్లాటు నెం.51, **దక్షిణం:** పైన తెలిపిన ఐటమ్ నెం.3, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** వాదపల్లి జగన్మోహన్‌రావు గారికి చెందిన స్థలం.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 27వ రోజు జనవరి 2023న జారీచేయబడినది)

సం/- (బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్-II, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

కోతుల కళేబరాలతో తీరంలో కలకలం



కేపీపాలెం తీరంలోని సురుగుడు తోటలో పడి ఉన్న కోతుల కళేబరాలు

మొగల్తూరు : తీరంలోని సరుగుడు తోటలో కోతుల కళేబరాలు పడి ఉండటం తీర ప్రాంతంలో కలకలం రేపుతోంది. కేపీ పాలెం సౌత్ పంచాయతీలోని సముద్ర తీరప్రాంతం సమీపంలోని ఓ సరుగుడు తోటలో సుమారు 100 నుంచి 150 కోతుల, పిల్ల కోతుల కళేబరాలు పడి ఉండటాన్ని స్థానికులు గమనించి రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. గుర్తుతెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో లారీలో వీటిని తీసుకువచ్చి పడేసినట్లు అనుమానిస్తున్నారు. గురువారం వీఆర్వో వెంకన్నబాబు సంఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు, వెటర్నరీ డాక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో వెటర్నరీ డాక్టర్ నీలిమ ఘటనా స్థలానికి చేరుకుని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించానని, వారు వచ్చిన తరువాత పోస్టుమార్టం చేస్తామని ఆమె గురువారం విలేకరులకు తెలిపారు. నాలుగు రోజుల క్రితమే పడేసి ఉంటారని, అయితే కళేబరాల నుంచి తీవ్ర దుర్వాసన వస్తోందని, పోస్టుమార్టం చేసే సమయం దాటిపోవడంతో శుక్రవారం అధికారుల సూచనల మేరకు తగు చర్యలు తీసుకుంటామని డాక్టర్ నీలిమ చెప్పారు.

12 టన్నుల ఎరువుల సీజ్



రావిపాడులో ఓ ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న ఆకివీడు ఏడీఏ శ్రీనివాసరావు, ఏఓ పార్థసారథి

పెంటపాడు : మండలంలోని పలు గ్రామాల్లోని దుకాణాల్లో అనుమతులు లేకుండా విక్రయిస్తున్న 12 టన్నుల ఎరువులను వ్యవసాయాధికారులు సీజ్ చేశారు. ఉండి ఏడీఏ కేఎస్ఎన్ శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి కె.పార్థసారథి మండలంలోని అలంపురం, రావిపాడు, కె.పెంటపాడు, విప్పర్రు గ్రామాల్లో ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో దుకాణాల్లో అనుమతులు లేకుండా ఎరువుల విక్రయాలు చేస్తున్నట్లు గుర్తించి రూ.2.15 లక్షల విలువైన 12 టన్నుల ఎరువులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ సంబంధిత శాఖల నుంచి పూర్తి స్థాయిలో అనుమతులు తీసుకోకుండా ఎరువులు, పురుగుమందుల విక్రయాలు చేస్తే దుకాణాల లైసెన్స్‌లు రద్దు చేస్తామని, దుకాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

● అన్నసమారాధనకు ఏర్పాట్లు





భీమవరం మావుళ్లమ్మవారి ఆలయ వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం అఖండ అన్నసమారాధన నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయం వద్ద భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పరిసరాల్లో బారికేడ్లు, అన్నప్రసాదం స్వీకరించడానికి ఏర్పాట్లు చేశారు. నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం, అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

– భీమవరం(ప్రకాశం చౌక్)

చురుగ్గా నిర్మాణ పనులు



పిల్లర్ల కోసం నిర్మిస్తున్న మెస్


ఆకివీడు : జాతీయ రహదారి విస్తరణకు సంబంధించి ఏలూరు జిల్లా ఆలపాడు నుంచి సోమేశ్వరం మీదుగా ఉప్పుటేరుపై వెళ్లే బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. పామర్రు నుంచి ఆకివీడు ఉప్పుటేరు వంతెన వరకూ రూ.275 కోట్లతో రహదారుల విస్తరణ, కల్వర్టులు, వంతెనల నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటికే పైప్ కల్వర్టు పనులు, మైనర్ వంతెనల పనులు చాలా వరకూ పూర్తయ్యాయి. మట్టి పరీక్షలు అనుకూలంగా రావడంతో ఉప్పుటేరుపై వంతెన నిర్మాణ పనులు చేపట్టారు. వంతెన కోసం సుమారు 80 భారీ పిల్లర్లను నిర్మించాల్సి ఉందని జాతీయ రహదారుల శాఖ డీఈ ఎస్.సత్యనారాయణరావు తెలిపారు. ఒక్కో పిల్లర్ సుమారు 40 మీటర్ల నుంచి 49 మీటర్ల లోతులో నిర్మిస్తారని చెప్పారు. పిల్లర్ల నిర్మాణం కోసం ఆయా ప్రాంతాల్లో ఉప్పుటేరులో మట్టి పూడ్చుకుంటూ వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఓ పక్క మట్టి పనులు చేస్తుండగానే పిల్లర్ల పనుల్ని ప్రారంభించామన్నారు.

తొలగని కోర్టు స్టే

ఇదిలా ఉండగా ఆకివీడు, ఉండి, భీమవరం, వీరవాసరం, బల్లిపాడు, దగ్గులూరు ప్రాంతాల్లో బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం చేపట్టనున్న స్థల సేకరణపై ఆయా ప్రాంతాల రైతులు కోర్టులో స్టే వేశారు. కోర్టు స్టే ఇప్పటికీ కొనసాగుతోంది. ఆయా ప్రాంతాల్లో 40 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించాల్సి ఉంది. ఈ ప్రాంతంలో రోడ్డు విస్తరణ, స్థల సేకరణ పనులకు రూ.1,000 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది.

108 అంబులెన్స్‌లో కాన్పు

ఆడశిశువు జననం.. తల్లీబిడ్డా క్షేమం



దెందులూరు చెక్‌పోస్టు వద్ద 108 అంబులెన్స్‌లో ప్రసవించిన మహిళ మౌనిక

దెందులూరు: 108 అంబులెన్స్‌లో ఓ మహిళ ప్రసవించి పండంటి ఆడశిశువుకు జన్మనిచ్చింది. ద్వారకాతిరుమల మండలం మహాదేవపురానికి చెందిన మౌనికకు పురిటి నొప్పులు వస్తుండటంతో కుటుంబ సభ్యులు 108కు ఫోన్ చేసి సమాచారం అందించారు. హుటాహుటిన అంబులెన్స్ ఈఎంటీ ప్రసాద్, పైలెట్ సుబ్బారావులు మహాదేవపురం గ్రామానికి వెళ్లి మౌనికను 108 అంబులెన్స్‌లో ఎక్కించుకుని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నారు. మార్గమధ్యమైన దెందులూరు చెక్ పోస్ట్ వద్ద మౌనికకు నొప్పులు ఎక్కువవడంతో అంబులెన్స్‌లోనే ప్రసవించింది. తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని, ఏలూరు ఆసుపత్రికి తరలించినట్లు ఈఎంటీ ప్రసాద్ చెప్పారు.

పొగాకు నిషేధంపై ప్రత్యేక డ్రైవ్

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న క్షేత్రంలో పొగాకు ఉత్పత్తుల వినియోగం, విక్రయాల నిషేధంపై వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్, దేవదాయశాఖ అధికారులు సంయుక్తంగా గురువారం థర్డ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నాన్-కమ్యునికేబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర సీహెచ్ మానస సూచనల మేరకు ఆలయ ప్రాంగణంలో చెక్ పాయింట్లను సందర్శించి, అక్కడ పొగాకు కాల్చిన ఆనవాళ్లు, అలాగే ఆలయానికి సమీపంలో ఉన్న దుకాణాలను తనిఖీ చేశారు. ఆలయ సూపరింటెండెంట్ రమణరాజు, పోలీస్ అవుట్‌పోస్ట్ ఎస్సై ఆంజనేయులు, ఎన్‌టీసీపీ సైకాలజిస్ట్ కె.చినవీర్రాజు, డీసీఎం ఎన్.వెంకట్, సిబ్బంది ఉన్నారు.

పూడిక.. చకచకా



దగ్గులూరులో వైద్య కళాశాల భవనాల నిర్మాణం కోసం పూడిక చేసిన స్థలం

- శరవేగంగా మెడికల్ కళాశాల నిర్మాణ పనులు
- వారంలో భవన నిర్మాణాలు ప్రారంభం
- దగ్గులూరులో 65.71 ఎకరాల సేకరణ



నిర్మాణ పనుల్లో నిమగ్నమైన సైట్ ఇంజనీర్లు

పాలకొల్లు అర్బన్: మండలంలోని దగ్గులూరులో 65.71 ఎకరాల్లో చేపట్టిన వైద్య కళాశాల నిర్మాణంలో భాగంగా స్థలం పూడిక పనులు పూర్తయ్యాయి. రెండు నెలలుగా పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. భవన నిర్మాణ సామగ్రి దిగుమతి అవుతోంది. వారం రోజుల్లో భవన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రూ.475 కోట్లతో చేపట్టిన పనులను మెగా ఇంజనీరింగ్ సంస్థ దక్కించుకుంది. పూడిక పనులకు గోదావరి లంక గ్రామాల నుంచి మట్టి తరలిస్తున్నారు.

వచ్చే ఏడాది అడ్మిషన్లు!

వైద్య కళాశాల నిర్మాణానికి రైతుల నుంచి సుమారు 65.71 ఎకరాల భూమిని సేకరించారు. పాలకొల్లు-భీమవరం జాతీయ రహదారికి చేర్చి యానాదుల పుంత నుంచి సుమారు అర కిలోమీటరు దూరంలో వైద్య కళాశాల నిర్మిస్తున్నారు. కళాశాలకు ఆనుకుని శివదేవుని చిక్కాల జగనన్న లే అవుట్ కోసం 43.52 ఎకరాలు సేకరించి 1,920 మంది పేదలకు ఇంటి పట్టాలిచ్చారు. వైద్య కళాశాలను అనుసంధానం చేస్తూ ఇటీవల ఎకరా భూమి సేకరించారు. ఈ భూమి పూడిక, రెండు కల్వర్టులు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ఏడాది చివరి నాటికి 80 శాతం భవన నిర్మాణ పనులు పూర్తిచేసి వచ్చే ఏడాది నాటికి వైద్య కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభించాలనే యోచనలో ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

రెండు కంటైనర్లు దిగుమతి

ప్రస్తుతం 10 మంది ఇంజనీర్లు సైట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. మరో పది రోజుల్లో 30 మంది ఇంజనీర్లు, 400 మంది ఒడిసా, ఛత్తీస్‌గఢ్, బిహార్ రాష్ట్రాలకు చెందిన కూలీలతో పూర్తిస్థాయిలో పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం సైట్‌లో కార్యాలయం నిమిత్తం 40 అడుగుల పొడవు, 10 అడుగుల వెడలైన కంటైనర్లు రెండింటిని ఏర్పాటుచేశారు. సిమెంట్ ప్లాంట్‌ను నెలాఖరుకి ఏర్పాటు చేయనున్నట్లు సైట్ ఇంజనీర్లు చెబుతున్నారు.

విద్యుత్ లైన్‌కు రూ.35 లక్షలు

లంకలకోడేరు నుంచి దగ్గులూరు వైద్య కళాశాల వరకు సుమారు మూడు కిలోమీటర్లు మేర విద్యుత్ లైన్ ఏర్పాటుకు మెగా ఇంజనీరింగ్ సంస్థ రూ.35 లక్షల డీడీ ఏపీఈపీడీసీఎల్ సంస్థకి చెల్లించింది. విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు యానాదుల పుంత రోడ్డు సర్వే పూర్తిచేశారు.

వైద్య కళాశాలకు కృషి



పాలకొల్లు పట్టణానికి చేరువలో దగ్గులూరులో నిర్మిస్తున్న వైద్య కళాశాల ఈ ప్రాంత వాసులకు ప్రత్యేకం. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఈ ప్రాంతంలో వైద్య కళాశాల నిర్మాణమవుతోంది. రైతులు భూములు ఇచ్చి సహకరించారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ ఏడాది చివరినాటికి 80 శాతం పనులు పైగా పూర్తి చేస్తామని మెగా ఇంజనీరింగ్ సంస్థ హామీ ఇచ్చింది. అలాగే పాలకొల్లు ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా రూ.12.50 కోట్లతో ఆధునికీకరించనున్నాం.

– కవురు శ్రీనివాస్, జెడ్పీ చైర్మన్, పాలకొల్లు

విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయుడు

- ఉపాధ్యాయుడిని నిలదీయడంతో వారిపై పోలీసులకు ఫిర్యాదు
- ఘటనపై విచారణ చేసిన ఎంఈవో.. ఉన్నతాధికారులకు నివేదిక



విద్యార్థి తల్లిదండ్రులను, గ్రామస్తులను విచారిస్తున్న ఎంఈవో వి.హనుమ





విద్యార్థి నరసింహస్వామి చెంపపై గాయమైన దృశ్యం, ఉపాధ్యాయుడు దుట్టా రాంప్రసాద్

తాడేపల్లిగూడెం రూరల్: ఓ విద్యార్థిని ఉపాధ్యాయుడు దండించడంతో అతనికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. జగ్గన్నపేట గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న బుసనబోయిన నరసింహస్వామి తనకు తల్లిదండ్రులు బ్యాగు కొనివ్వలేదని ఏడుస్తూ బుధవారం స్కూలుకు వచ్చాడు. అతను ఏడుస్తుండటాన్ని గమనించిన ఉపాధ్యాయుడు దుట్టా రాంప్రసాద్ ఇంటి వద్ద ఏడవకుండా స్కూలులో ఎందుకు ఏడుస్తున్నావంటూ కొట్టడంతో అతనికి గాయాలయ్యాయి. విద్యార్థి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు విషయం చెప్పగా, గురువారం నరసింహస్వామి తల్లిదండ్రులు రామకృష్ణ, అంజలి పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయుడు రాంప్రసాద్‌ను నిలదీయగా, రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గాయపడిన కుమారుడిని తల్లిదండ్రులు తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న ఎంఈవో వి.హనుమ పాఠశాలకు చేరుకుని బాధితుడు నరసింహస్వామి, తల్లిదండ్రులను, గ్రామస్తులను విచారణ చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపించి తదుపరి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎంఈవో వి.హనుమ స్పష్టం చేశారు. కాగా, ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు విద్యార్థి తల్లి అంజలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఏఎస్సై పీవీకే.దుర్గారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలో వ్యక్తి మృతదేహం



కాలువలో కొట్టుకుపోతున్న, గుర్తుతెలియని మృతదేహం

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని నరసాపురం కాలువలో కొట్టుకు వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గురువారం స్థానికులు గుర్తించారు. నీటి ప్రవాహం వేగంగా ఉండటంతో నరసాపురం వైపు కొట్టుకు వెళ్లిందని చెబుతున్నారు.